విలేఖరులు
కావలెను
రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాదాన్యత కలదు)
పూర్తి వివరములకు : 6281086394 సంప్రదించగలరు
ఎడిటర్
చల్లా శ్రీకాంత్

రాయల్ జర్నలిజం
RNI : APBIL/2023/86665
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 168 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | బుధవారం 10 జూలై 2024 | పేజీలు : 8 | వెల :రూ 2-00
GUNTUR | VOL-01 | ISSUE - 168 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 10 WEDNESDAY JUNE 2024 | PAGES : 8 | Rs :2-00

# ఐదేళ్లలో విద్యుత్ రంగాన్ని పూర్తిగా నాశనం చేశారు

అమరావతి: భావితరాల భవిష్యత్‌ను గత ప్రభుత్వం ఎలా దెబ్బతీసిందో చెప్పి, ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకే శ్వేతపత్రం విడుదల చేస్తున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. మంగళవారం సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో విద్యుత్ రంగంపై శ్వేతపత్రం విడుదల చేశారు. "ప్రజలు గెలవాలి.. రాష్ట్రం నిలవాలని పిలుపునిచ్చాం. ప్రజలు గెలిచి మమ్మల్ని గొప్ప స్థానంలో నిలబెట్టారు. అన్ని శాఖల్లో భయంకరమైన పరిస్థితులు ఉన్నాయి. శ్వేతపత్రాల ద్వారా ప్రజలందరికీ వాస్తవాలు చెబుతున్నాం. సమర్థమైన పాలన వల్లే పేదలకు మెరుగైన ప్రయోజనాలు అందుతాయి. బాధ్యత లేని పరిపాలన వల్ల అనేక కష్టాలు ఎదురవుతాయి. గత ప్రభుత్వం ఎంత నష్టం చేసిందో ప్రజలకు చెబుతున్నాం. విద్యుత్‌తో ప్రతి ఒక్కరి జీవితం ముడిపడి ఉంది. ఐదేళ్లలో విద్యుత్ రంగాన్ని పూర్తిగా నాశనం చేశారు. అసమర్థులు పాలన చేస్తే ఏమవుతుందో ప్రజలు అర్థం చేసుకోవాలి. విద్యుత్ సంస్కరణల వల్ల నా అధికారం పోయినా దేశం బాగుపడింది. నేను తెచ్చిన సంస్కరణలు వైఎస్ హయాంలో కనిపించాయి. మా హయాంలో నాణ్యమైన విద్యుత్ సరఫరా చేశాం. విద్యుత్ ఛార్జీలు పెంచకుండా చర్యలు తీసుకున్నాం. 2014-19లో సౌరశక్తి, పవన విద్యుత్ ఉత్పత్తి పెంచాం. 2018 నాటికి మిగులు విద్యుత్ రాష్ట్రంగా ఏపీ ఎదిగింది. 2018-19 నాటికి 14,929 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి చేరేలా కృషి చేశాం. మా హయాంలో ట్రాన్స్‌కో, జెన్‌కోకు అవార్డులు వచ్చాయి. గత ఐదేళ్లలో ప్రజలపై రూ.32,166 కోట్ల ఛార్జీల భారం మోపారు. విద్యుత్ రంగంలో రూ.49,596 కోట్లు అప్పులు చేశారు.

**స్మార్ట్ మీటర్లపై త్వరలో నిర్ణయం**

ట్రూఅప్, ఇంధన సర్‌ఛార్జి, ఎలక్ట్రిసిటీ డ్యూటీ అని రకరకాలుగా గత ప్రభుత్వం ప్రజల నుంచి వసూలు చేసింది. గృహ వినియోదారులపై 45శాతం ఛార్జీలు పెంచారు. ఛార్జీల పెంపుతో కోటీ 53 లక్షల మంది ప్రజలు ఇబ్బంది పడ్డారు. 50 యూనిట్లు వాడిన పేదలపై వందశాతం ఛార్జీలు పెంచారు. టారిఫ్ ద్వారా రూ.16,699 కోట్లు, ట్రూ అప్ ద్వారా రూ.5,886 కోట్లు, ఇంధన ఛార్జీలు రూ.3,977 కోట్లు, ఎలక్ట్రిసిటీ డ్యూటీ పేరుతో రూ.5,607 కోట్ల మేర వసూలు చేశారు. రూ.వేల కోట్ల రుణం తీసుకుని విద్యుత్ రంగంపై పెనుభారం వేశారు. ఐదేళ్లలో విద్యుత్ సంస్థల అప్పు 79శాతం మేర పెరిగింది. కొన్ని సార్లు ఉత్పత్తి నిలిపివేస్తూ తీసుకున్న నిర్ణయాలు కూడా ప్రజలపై భారం మోపాయి. కోర్టు ఆదేశంతో నిర్వహణ ఛార్జీలు రూ.9వేల కోట్లు చెల్లించారు. పవన విద్యుత్‌లో చేసుకున్న 21 ఒప్పందాలు రద్దు చేశారు. అసమర్థ పాలనతో విద్యుత్ రంగం 47,741 కోట్లు నష్ట పోయింది. విద్యుత్ రంగంలో ప్రజలకు, ప్రభుత్వానికి దాదాపు రూ.1,29,503 కోట్ల నష్టం జరిగింది. సాధ్యమైనంత త్వరగా విద్యుత్ రంగాన్ని గాడిలో పెడతాం. భవిష్యత్తులో ఈవీ వాహనాలు మరింత పెరుగుతాయి. ఈవీ వాహనాల డిమాండ్ మేరకు విద్యుత్ ఉత్పత్తి పెంచుకోవాలి. టారిఫ్ నియంత్రణపై దృష్టి సారిస్తాం. విద్యుత్‌రంగాన్ని గాడిలో పెట్టేందుకు కేంద్రం సాయం తీసుకుంటాం. వ్యవసాయ పంప్‌సెట్లకు స్మార్ట్ మీటర్లపై త్వరలో నిర్ణయం తీసుకుంటాం.

**రూఫ్ టాప్ సౌరశక్తి ఉత్పత్తి పెంచేందుకు చర్యలు**

థర్మల్ విద్యుత్‌ను గ్రీన్ హైడ్రోజన్‌గా మార్చేందుకు పలు సంస్థలు ముందుకొస్తున్నాయి. గ్రీన్ హైడ్రోజన్ వస్తే మనకు అదనంగా పన్నులు వస్తాయి. రూఫ్ టాప్ సౌరశక్తి ఉత్పత్తి పెంచేందుకు చర్యలు తీసుకుంటాం. తెలంగాణ నుంచి రావాల్సిన విద్యుత్ బకాయిలపై కమిటీ నిర్ణయిస్తుంది. విద్యుత్ సరఫరాలో నష్టాలు తగ్గించేందుకు చర్యలు తీసుకుంటాం. విద్యుత్ రంగం బలోపేతానికి సాంకేతిక సాయం తీసుకుంటాం. జగన్ అహంకారం వల్ల ఒక్క పోలవరం ప్రాజెక్టులోనే 4,773 కోట్ల మేర ప్రభుత్వంపై అదనపు భారం పడింది. సెకి నుంచి కొనుగోలు చేయాల్సిన 7వేల మెగావాట్ల వల్ల ఒక్క ట్రాన్స్మిషన్ కోసమే రూ.3,850 కోట్ల నుంచి 4,350 కోట్ల వరకు అదనంగా చెల్లింపులు చేయాల్సి వచ్చింది. గత ప్రభుత్వం చేతగాని తనం వల్ల ఊహించని కోణాల్లో విద్యుత్ సంస్థలకు నష్టాలు వస్తున్నాయి. ఏపీ బెవరేజస్ కార్పొరేషన్ బాండ్లలో.. ఏపీ జెన్‌కో, ట్రాన్స్‌కోలు పెట్టుబడులు పెట్టాయంటే జగన్ ప్రభుత్వం ఎలాంటి దుష్ట ఆలోచనలు చేసిందో అర్థం అవుతోంది" అని చంద్రబాబు వివరించారు.



## ఏపీలో రూ.5.4లక్షల కోట్లతో రుణప్రణాళిక: ఎస్ఎల్‌బీసీ ఆమోదం

ఏపీ సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ(ఎస్ఎల్‌బీసీ) సమావేశం జరిగింది. ఈ సమావేశంలోనే 2024-25 సంవత్సరానికి గానూ రూ.5.4లక్షల కోట్లతో రుణ ప్రణాళికను ఎస్ఎల్‌బీసీ విడుదల చేసింది. అందులో రూ.3.75లక్షల కోట్లు ప్రాధాన్య రంగాలకు కేటాయించారు. రూ.1.65లక్షల కోట్లు ఇతర రంగాలకు కేటాయిస్తూ రుణప్రణాళికను రూపొందించారు. వ్యవసాయ రంగానికి రూ.2.64లక్షల కోట్లు రుణాల ఇవ్వడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఇది గతంలో కంటే 14 శాతం ఎక్కువని అధికారులు తెలిపారు. వ్యవసాయ రంగంలో మౌలిక వసతులకు రూ.32,600 కోట్ల రుణాలు కేటాయిస్తున్నట్లు చెప్పారు. అలాగే, డెయిరీ, పౌల్ట్రీ, ఫిషరీస్, సాగులో యాంత్రీకరణ, మౌలిక వసతులకు రుణాల్లో ప్రాధాన్యత ఇస్తామన్నారు.

# టీమ్ఇండియా విజయ రహస్యం అదే: రష్యాలోని ప్రవాస భారతీయులతో మోదీ

మాస్కో: రాబోయే ఈ ఐదేళ్ల పదవీకాలంలో భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా మారుస్తామని ప్రధాని మోదీ అన్నారు. ఇటీవలే మూడోసారి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేశానని, మూడు రెట్ల వేగంతో పని చేయాలని నిర్ణయించుకున్నానని అన్నారు. మంగళవారం రష్యా రాజధాని మాస్కోలో ప్రవాస భారతీయుల ను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఇక్కడికి తాను ఒక్కడినే రాలేదని, 140 కోట్ల మంది ప్రేమను వెంట తీసుకొని వచ్చానని వ్యాఖ్యానించారు.

**భారత్ సాధించిన విజయాలను ప్రపంచం గుర్తిస్తోంది..**

"ఏ దేశానికి సాధ్యం కానివిధంగా చంద్రయాన్ ప్రయోగం చేశాం. చంద్రుని దక్షిణ ధ్రువంపై అడుగుపెట్టిన తొలి దేశంగా గుర్తింపు పొందాం. డిజిటల్ లావాదేవీల్లో ప్రపంచంలోనే నంబర్‌వన్‌గా ఉన్నాం. స్టార్టప్‌ల్లో ప్రపంచంలోనే మూడో స్థానానికి చేరుకున్నాం. 2014లో వందల్లో ఉన్న స్టార్టప్‌లు నేడు లక్షల్లోకి చేరాయి. భారత్ రికార్డు స్థాయిలో పేటెంట్లను సాధిస్తోంది. ప్రపంచంలో అతిపెద్ద ఆరోగ్యబీమా వ్యవస్థ భారత్‌లో ఉంది. భారత్‌ను ప్రపంచంలో మూడో ఆర్థికవ్యవస్థగా నిలబెడతాను. మన ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలోనే పటిష్ఠమైంది" అని వివిధ రంగాల్లో భారత్ సాధిస్తోన్న విజయాలను ప్రస్తావించారు. భారత్ ఘనతను ప్రపంచం గుర్తించకతప్పని పరిస్థితి తెచ్చామని వ్యాఖ్యానించారు. భారత యువతే దేశ నిజమైన ఆస్తి అని, ఆత్మవిశ్వాసం దేశానికి అతిపెద్ద ఆయుధమని అన్నారు. సవాళ్లను సవాల్ చేయడం తన డీఎన్ఏలోనే ఉందన్నారు.



**టీ20 ప్రపంచకప్ విజయ రహస్యం అదే..**

"ఇటీవల టీమ్ఇండియా టీ20 వరల్డ్ కప్ గెలిచిన సందర్భాన్ని మీరు ఇక్కడ సెలబ్రేట్ చేసుకొని ఉంటారు. గెలుపు కోసం వారు పడిన ఆరాటం.. అందుకు సాగించిన ప్రయాణమే వారి విజయం వెనుక ఉన్న అసలు కథ. ఈ రోజుల్లో యువత చివరి క్షణం (చివరి బంతి) వరకు ఓటమిని అంగీకరించడం లేదు. అలా ముందుకుసాగే వారినే విజయం వరిస్తుంది" అని రోహిత్ సేనను ప్రధాని కొనియాడారు. అలాగే మన ఇరు దేశాల సంబంధాలు బలోపేతం కావడంతో సినిమాలది కీలక పాత్ర అని చెప్పారు. ఈ సందర్భంగా అలనాటి ప్రముఖ నటులు రాజ్‌కపూర్, మిథున్ చక్రవర్తి ప్రస్తావన తీసుకొచ్చారు. వారి సినిమాలు రష్యాలో ప్రజాదరణ పొందాయని చెప్పారు.

**పుతిన్‌కు కృతజ్ఞతలు..**

ఉక్రెయిన్-రష్యా యుద్ధం వేళ.. భారత విద్యార్థులు చిక్కుకుపోతే, వారిని కాపాడటంలో పుతిన్ సహకరించారని మోదీ గుర్తుచేశారు. ఈసందర్భంగా ఆయనతో పాటు రష్యా ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. "భారత్-రష్యా నమ్మకమైన మిత్రులు. పరస్పర విశ్వాసం, గౌరవం ఆధారంగా ఈ స్నేహం కొనసాగుతోంది. రష్యాలో చలికాలంలో ఉష్ణోగ్రతలు ఎంత మైనస్‌లోకి పడిపోయినా సరే.. మన రెండు దేశాల మధ్య బంధం ఎప్పుడూ ప్లస్‌లోనే ఉంటుంది. అది మన స్నేహాన్ని ఆహ్లాదంగా ఉంచుతుంది. ఇప్పటివరకు నేను ఆరుసార్లు రష్యాలో పర్యటించాను. పుతిన్‌తో 17 సార్లు భేటీ అయ్యాను" అని తెలిపారు.

**రష్యాలో కొత్తగా రెండు భారత కాన్సులేట్‌లు..**

రష్యాతో వాణిజ్య, పర్యటక సంబంధాలను మరింత బలోపేతం చేసుకునే దిశగా ప్రధాని మోదీ కీలక ప్రకటన చేశారు. రష్యాలోని కజాన్, యెకాటిరీన్‌బర్గ్ నగరాల్లో కొత్తగా రెండు భారత కాన్సులేట్‌లను ప్రారంభించాలని నిర్ణయించినట్లు చెప్పారు. యెకాటిరీన్‌బర్గ్ రష్యాలో నాలుగో అతిపెద్ద నగరం. ముఖ్యమైన ఆర్థిక కేంద్రంగా ఉద్భవించింది. 2018లో రష్యాలో జరిగిన ఫిఫా వరల్డ్ కప్‌లో పలు మ్యాచ్‌లు ఇక్కడ నిర్వహించారు. మరోవైపు.. వోల్గా, కజాంకా నదుల సంగమం వద్ద ఉన్న కజాన్.. సాంస్కృతిక, విద్యాకేంద్రంగా విలసిల్లుతోంది. ఈ ఏడాది అక్టోబర్‌లో కజాన్‌లోనే బ్రిక్స్ సదస్సును నిర్వహించనున్నారు. ప్రస్తుతం ఆ దేశంలో భారత్‌కు రెండుచోట్ల కాన్సులేట్ (సెయింట్ పీటర్స్‌బర్గ్, వ్లాడివోస్టాక్)లు ఉన్నాయి.

# వైకాపా భూ అక్రమాలపై సిట్ ఏర్పాటు చేయాలి



అమరావతి: ఏపీ రాష్ట్రవ్యాప్తంగా వైకాపా నేతల భూ అక్రమాలపై సిట్ ఏర్పాటు చేయాలని తెదేపా నేత ప్రత్తిపాటి పుల్లారావు కోరారు. చిత్తూరు నుంచి ఉత్తరాంధ్ర వరకు వైకాపా నేతలు వేల ఎకరాలు దోచుకున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వంలో సీఎం నుంచి సీఎస్ వరకు అంతా కుమ్మక్కై భూములు దోచుకున్నారని ధ్వజమెత్తారు. జగన్, విజయసాయి, పెద్దిరెడ్డి సహా వైకాపా పెద్దల కనుసన్నల్లో భూకబ్జాలు జరిగాయన్నారు. విశాఖ, ఉత్తరాంధ్రలోనే 40 వేల ఎకరాలకు పైగా వైకాపా వాళ్లు కొల్లగొట్టేశారని చెప్పారు. "అసైన్డ్ భూములపై శాశ్వత హక్కుల పేరుతో పేదల పొలాలు లాక్కున్నారు. శ్వేతపత్రంలో భూదోపిడీ మొత్తం ప్రజల ముందు పెడతాం. భూములు రీ సర్వే, చట్టంలో లొసుగులతో ఎన్ని భూములు కొట్టేశారో తేలాలి. బినామీలను అడ్డం పెట్టుకుని విలువైన ప్రభుత్వ, ప్రైవేటు భూములు కాజేశారు. సొంత కంపెనీలకు సీఎంగా జగన్ అడ్డదారుల్లో వేల ఎకరాలు కట్టబెట్టారు. జగనన్న కాలనీల పేరిట పేదల ఇళ్ల స్థలాల పథకంలోనూ భారీగా దోచుకున్నారు. వైకాపా భూ అక్రమాలపై కఠిన చర్యలతో పాటు ఆస్తులు మొత్తం రికవరీ చేయాలి" అని ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.

# గాంధీజీ చెప్పిన ఆ మాటలు మరువొద్దు: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



భువనేశ్వర్: నూతన సాంకేతిక పరిణామాలు సమాజ అభ్యున్నతికి దోహదం చేస్తున్నాయని, అదే సమయంలో మానవాళికి కొత్త సవాళ్లను కూడా విసురుతున్నాయని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. భువనేశ్వ ర్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ 13వ గ్రాడ్యుయేషన్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ "శాస్త్రసాంకేతిక రంగాల్లో ప్రస్తుతం విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. సైన్స్ వల్ల ఎన్ని ప్రయోజనాలున్నాయో, అంతే స్థాయిలో దుష్ప్రభావాలు కూడా ఉన్నాయి. కొత్త సాంకేతికత వల్ల సమాజానికి ఎంతో మేలు జరుగుతుంది. అదే సమయంలో మానవాళికి అది సరికొత్త సవాళ్లను విసురుతుంది. ఉదాహరణకు క్రిస్పార్-క్యాస్9 సాంకేతికత వల్ల మానవుల జన్యువులల్లో మార్పులు చేయడం చాలా సులభమైంది. ఎన్నో రకాల వ్యాధులను నయం చేసేందుకు సహకరిం చింది. అయితే, ఈ సాంకేతికత సామాజికంగా ఎన్నో రకాల సమస్యలు సృష్టించింది. అంతేకాకుండా ఇటీవల బాగా ప్రాచుర్యం పొందిన కృత్రిమమేధ వల్ల డీప్ ఫేక్ సమస్య ఎదురైంది. సాంకేతికతను సక్రమ మార్గంలో ఉపయోగించకపోతే ఎలాంటి పరిస్థితులు ఎదురవుతాయో ఊహించలేం" అని ద్రౌపది ముర్ము అన్నారుసైన్స్ హేతుబద్ధతకు సంప్రదాయ విలువలను జోడిస్తూ ఎన్ఐఎస్ఈఆర్ ముందుకు వెళ్తుండటం సంతోషంగా ఉందని వ్యాఖ్యానించారు. తమ వృత్తిలో ఉన్నత శిఖరాలను అధిరోహించడమే కాకుండా, సమాజసేవ చేయాలని విద్యార్థులకు ఆమె సూచించారు. "జాతిపిత మహాత్మా గాంధీ ఏడు సామాజిక రుగ్మతలు ఉంటాయని విశ్వసించేవారు. అందులో 'దయలేని సైన్స్' కూడా ఒకటి. జాలి, దయ, మానవత్వం గురించి ఆలోచించకుండా సైన్స్‌ని ప్రచారం చేయడం మహా పాపం. ప్రతి ఒక్కరూ దీనిని గుర్తుంచుకోవాలి" అని హితవు పలికారు. శాస్త్రపరిజ్ఞానంపై పరిశోధనలు చేసేందుకు చాలా ఓర్పు సహనం అవసరమని, ఫలితం రాబట్టేందుకు చాలా కాలం వేచి చూడాల్సి రావొచ్చని ముర్ము అన్నారు. అందువల్ల ఎప్పుడూ నిరుత్సాహ పడకుండా లక్ష్యం దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# కిడ్నీ రాకెట్‌పై హోంమంత్రి అనిత ఆగ్రహం.. ఆసుపత్రిపై చర్యలకు ఆదేశాలు



విజయవాడ: విజయవాడలో కిడ్నీ రాకెట్ వ్యవహారంపై హోంమంత్రి అనిత ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంటూరు కలెక్టర్, ఎస్పీ, విజయవాడ సీపీతో ఆమె ఫోన్‌లో మాట్లాడారు. డబ్బులు ఆశ చూపి కిడ్నీ కొట్టేసిన ఆసుపత్రిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇలాంటి ఘటనలపై పోలీసులు నిఘా పెట్టాలని చెప్పారు. బాధితుడి ఫిర్యాదుపై హోంమంత్రి ఆదేశాలతో పోలీసులు విచారణ చేపట్టారు. విజయవాడ కేంద్రంగా ఇటీవల కిడ్నీ రాకెట్ ముఠా మోసాలు వెలుగులోకి వచ్చాయి. ఆర్థిక ఇబ్బందులతో కిడ్నీ విక్రయానికి అంగీకరిస్తే.. కిడ్నీ తీసుకున్న తర్వాత డబ్బులు ఇవ్వకుండా తనను మోసం చేశారని గుంటూరు జిల్లా కొండా వెంకటప్పటయ్యకాలనీకి చెందిన బాధితుడు మధుబాబు వాపోయారు. ఈ మేరకు సోమవారం గుంటూరు ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై హోంమంత్రి అనిత తాజాగా స్పందించారు.

# 2026 నాటికి భోగాపురం విమానాశ్రయం పనులు పూర్తి చేస్తాం

భోగాపురం: భోగాపురం విమానాశ్రయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రత్యేక దృష్టి సారించారని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు తెలిపారు. మంగళవారం ఎయిర్ పోర్టు ప్రాంతాన్ని మంత్రి పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. కేంద్రం నుంచి ఎలాంటి అనుమతులు కావాలన్నా వెంటనే వచ్చేలా చేస్తామన్నారు. ఉత్తరాంధ్రకు విమానాశ్రయ అనుసంధానం చాలా అవసరమన్నారు. ఉత్తరాంధ్ర ప్రాజెక్టులన్నీ నిర్ణీత సమయంలోగా పూర్తి చేస్తామన్నారు. దేశంలోనే నెంబర్‌వన్ విమానాశ్రయంగా భోగాపురం ఉండాలని కోరామన్నారు. "విమానా శ్రయం ప్రణాళికలోనే 2,700 ఎకరాలు ఉంది. 500 ఎకరాలు తగ్గించేందుకు గత ప్రభుత్వం



ప్రయత్నించింది. విమానాశ్రయం పనులను గత ప్రభుత్వం ఆలస్యం చేసింది. డిసెంబరు నాటికి టెర్మినల్ భవనం పూర్తి చేస్తాం. 2026 నాటికి భోగాపురం ఎయిర్‌పోర్టు పనులు పూర్తవు తాయి. చిన్న చిన్న సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరిస్తాం. విమానాశ్రయం పూర్తయితే సుమారు 6లక్షల మందికి ఉపాధి లభిస్తుంది. దక్షిణ ఒడిశా, ఛత్తీస్‌గఢ్ ప్రాంతాలవారు కూడా ఇక్కడికే వస్తారు విశాఖ విమానాశ్రయం నుంచి ఏటా 28 లక్షల మంది రాకపో కలు సాగిస్తున్నారు. అంతర్జాతీయ టెర్మినల్, రన్‌వే, ఎంఆర్‌వో నిర్మిస్తున్నాం. విమానాశ్రయాన్ని అన్ని వైపులా రహదారులతో అనుసంధానం చేస్తున్నాం. బీచ్ హైవే ప్రతిపాదనలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లాం" అని మంత్రి వివరించారు. ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు, ఎమ్మెల్యేలు నాగమాధవి, అదితి గజపతిరాజు తదితరులు ఉన్నారు.

రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# ఉచిత ఇసుక అభినందనీయం: తోట సీతారామలక్ష్మి



భీమవరం,జులై 9: ఏపీ ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉచిత ఇసుక పాలసీ తీసుకురావడం అభినందనీయమని టిడిపి రాష్ట్ర పాలిట్ బ్యూరో సభ్యురాలు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జ్ తోట సీతారామలక్ష్మి తెలిపారు.ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఎన్డీఏ ప్రభుత్వ ముఖ్యమంత్రి చంద్రబాబు నెల రోజులలోపే అమలులోకి తెస్తూ జీవో నెంబర్ 43 విడుదల చేసి బడుగు బలహీనవర్గ సామాన్య ప్రజల అభ్యున్నతికి రాష్ట్ర ప్రగతికి బాట వేశారన్నారు.నాణ్యమైన ఇసుకను ప్రజలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని గత వైసిపి ప్రభుత్వం ఒక్క ఇసుక కుంభకోణం ద్వారా 50 వేల కోట్లకుపైగా కొల్లగొట్టారని వైసిపి నాయకులే ఇసుకాసుర అవతారం ఎత్తి పెద్ద ఎత్తున దోపిడీ చేశారని విమర్శించారు.పేదల ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షలు ఖర్చు అయితే అందులో 3 లక్షల రూపాయలు ఇసుకకే ఖర్చు చేయాల్సి వచ్చేదని ఎన్డీఏ ప్రభుత్వ ఉచిత ఇసుక విధానంతో సామాన్య ప్రజలకు నిర్మాణ భారం తగ్గుతుందని ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# మొహరం వేడుకలకు ప్రారంభం



రామసముద్రం జులై 9 రాయల్ జర్నలిజం: మండలం లో మొహరం వేడుకలకు సోమవారం రాత్రి అంకురార్పణ జరిగింది. పురాతన కాలం నుండి ప్రతి ఏడాది మండలం లోని తిరుమలరెడ్డిపల్లె దిగువపేట,ఎగువపేట ఆర్.నడింపల్లె, గొల్లపల్లె లలో మోహరం వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. అంకురార్పణ రోజు నుండి ముడునాళ్ళు,ఏడూనాళ్ళు,తొమ్మిది నాళు ్ళ ఇలా తొమ్మిది రోజుల వరకు పీర్లకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.మత సామరస్యంగా, కులమతాలకు అతీతంగా ఈ వేడుకలు నిర్వహిస్తారు. తొమ్మిదవరోజు తిరుమలరెడ్డిపల్లె,ఆర్ నడింపల్లె దిగువపేట,ఎగువపేట నుండి ప్రత్యేక ప్రభలతో కూడిన పీర్లను ఊరేగింపు చేస్తారు . ఈ వేడుకలు చూడడానికి మండలంలోని ప్రజలే కాకుండా కర్ణాటక తమిళనాడు రాష్ట్రల నుండి కూడా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు.

# కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన విద్యార్థి సంఘం




రాయల్ జర్నలిజం (రాజంపేట) జులై 9 : రాజంపేట ఆర్డీవో కార్యాలయంలో అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి గారినీ కలిసి సంక్షేమ హాస్టల్ సమస్యలపై అదేవిధంగా కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలో ఫీజు నియంత్రణ చట్టం పటిష్టంగా అమలు చేయాలని వినతి పత్రం అందజేసిన ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నేతి నాగేశ్వర ఈ సందర్భంగా నాగేశ్వర కలెక్టర్ తో మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ హాస్టల్లో విద్యార్థులు చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారని సొంతభవనాలు లేక విద్యార్థులు హాస్టల్ వార్డెన్స్ వ్యవస్థలు పడుతున్నారని ఉన్న ప్రభుత్వ భవనాల కూడా శిధిలా వ్యవస్థకు చేరుకున్నాయని జిల్లాలో ఉన్న పలు భవనాలలో పై పెచ్చులు ఊడి విద్యార్థులు పై పడినటువంటి సంఘటనలు చాలానే ఉన్నాయని అదేవిధంగా ఎస్సీ బీసీ ఎస్టి మైనారిటీ హాస్టల్ వార్డెన్ల కొరతల ఉ ఒడటంవల్ల విద్యార్థులకు క్రమంగా సంఖ్య తగ్గిపోతుందని హాస్టల్లో సిబ్బంది కుక్ కమాటి వాచ్మెన్ వంటి పోస్టులు కొరత ఎక్కువగా ఉ ందని అదేవిధంగా హాస్టల్ కు సకాలంలో బిల్లులు అందక హాస్టల్ వార్డెన్స్ చాలా ఇబ్బందిగా ఎదుర్కొంటున్నారని పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలని వారు తెలిపారు. జిల్లాలో కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యం పాఠ్య పుస్తకాలు స్టేషనరీ అలాగే జిల్లాలో చాలా పాఠశాలలో సీబీఎస్సీ ఐఐటి వంటి పేర్లతో విద్యార్థి తల్లిదండ్రుల నుండి ఇప్పటికే వేలాది రూపాయలు వసూలు చేశారని ఈ విషయాల పైన స్థానిక ఎంఈఓ లకు జిల్లా విద్యాశాఖ అధికారులకు విన్నవించినప్పటికీ ఏ మాత్రం ఫలితం లభించక పోయిందన్నారు. రాజంపేటలో స్థానిక విద్యాశాఖ అధికారులకు ఈ విషయాల పైన చాలాసార్లు వినతి పత్రాల రూపంలో తెలిపినప్పటికీ వారిని ఎటువంటి విచారణగానే స్పందన గాని లేకపోయిందని మీకు తెలియజేస్తున్నామన్నారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులపై విచారణ చేపట్టి ఈ కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలో ఫీజు నియంత్ర చట్టాలను పటిష్టంగా అమలు చేసి ప్రతి తరగతి విద్యార్థుల ఫీజులు పట్టికలను ఏర్పాటుచేసి తల్లిదండ్రులకు అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకొని పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు విద్యను అందించే విధంగా కృషి చేయాలని ఆయన కోరారు.

# అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



రాయల్ జర్నలిజం ( రాజంపేట ) జూలై 9 : అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ మంగళవారం రాజంపేట మండలం అరుంధతి వాడలో గల అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, అంగన్వాడీ కేంద్రంలోని సూపర్వైజర్ ను మరియు ఉద్యోగులను వివిధ విషయాలపై ప్రశ్నించారు. 13 మంది పిల్లలకు గాను ముగ్గురు పిల్లలు మాత్రమే ఉండడం, మధ్యాహ్నం 12 అయినప్పటికీ భోజనాన్ని తయారు చేయకపోవడం, రిజిస్టర్ లను సవ్యంగా నిర్వహించకపోవడం పట్ల అంగన్వాడి ఉద్యోగుల పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. అంగన్వాడి సూపర్వైజర్ అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేయకపోవడం పట్ల ఆమెపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విషయంపై సూపర్వైజర్ కు మరియు అంగన్వాడి కేంద్రంలో పనిచేసే ఉద్యోగులకు షోకాజు నోటీసులు జారీ చేశారు. త్వరలో ఇదే అంగన్వాడీ కేంద్రానికి మళ్ళీ వస్తానని, పూర్తిస్థాయిలో అంగన్వాడీ కేంద్రం నిర్వహించబడాలని ఆదేశించారు. అనంతరం, ఆర్డీవో కార్యాలయంలో జరిగిన సమీక్షలో ఈ విషయంపై ప్రస్తావిస్తూ ఆర్డిఓ, తాసిల్దార్లు, అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేయాలని ఆదేశించారు. ఈ తనిఖీలో రాజంపేట ఆర్డిఓ మోహన్ రావు, రాజంపేట తాసిల్దార్, తదితరులు పాల్గొన్నారు.

# అంకిత భావంతో విధులు నిర్వహించాలి



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 09 : అంకితభావంతో విధులు నిర్వహించే వారికి అవార్డులు వరిస్తాయని, దానికి నిదర్శనమే జిల్లా పోలీస్ యంత్రాంగం అందుకున్న సర్టిఫికెట్ ఆఫ్ ఎక్సలెన్సి అవార్డు అని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. విజయవాడ ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయం వారు జిల్లా పోలీస్ శాఖకు జారీచేసిన సర్టిఫికెట్ ఆఫ్ ఎక్సలెన్సీ అవార్డును మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ఏస్.బి ఇన్స్పెక్టర్ వి.మల్లికార్జున కి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ భారత ప్రభుత్వ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వారు ప్రతి సంవత్సరం పాస్‌పోర్ట్ వెరిఫికేషన్ విభాగం నందు ప్రజలకు వేగవంతంగా, అత్యుత్తమ, నాణ్యమైన సేవలు అందించినందుకు గాను సర్టిఫికెట్ ఆఫ్ ఎక్సలెన్సీ అవార్డును ఇస్తారన్నారు. ఈ సంవత్సరం బాపట్ల జిల్లా లోని ఏస్.బి విభాగం పాస్‌పోర్ట్ ల విచారణలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచినందుకుగాను విజయవాడ ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయం వారు బాపట్ల జిల్లా పోలీస్ శాఖకు సర్టిఫికెట్ ఆఫ్ ఎక్సలెన్సీ అవార్డు అందించడం జరిగిందన్నారు. ఈ అవార్డు అందుకోవడం బాపట్ల జిల్లా పోలీస్ శాఖకు ఎంతో గర్వకారణమని తెలిపారు. ఇటువంటి అవార్డులను సమిష్టి కృషితోనే సాధించగలమన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఏస్.బి యంత్రాంగానికి క్రమ పద్ధతిలో తగిన ఉత్తర్వులు ఇస్తూ సమర్థవంతంగా విధులు నిర్వహించగలిగే విధంగా తయారు చెయ్యడంలో జిల్లా ఏస్.బి అధికారి మల్లికార్జున పాత్ర ఎంతో కీలకమని కొనియాడారు. ఇదే స్ఫూర్తితో ఇతర అధికారులు కూడా విధులు నిర్వహించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

# ఉమ్మడి జిల్లాలో సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తాము

## మంత్రి రాంప్రసాద్ రెడ్డి



రాయల్ జర్నలిజం ( కడప ) జూలై 9 : కడపలో జరిగిన జెడ్పీ సర్వసభ్య సమావేశం లో మంత్రి రాంప్రసాద్ రెడ్డి కామెంట్స్.టిడిపి ప్రభుత్వం లో ప్రజల సంక్షేమమే ముఖ్యం.రాబోయే 5 ఏళ్లలో ప్రజల్లో మంచి ప్రభుత్వం అనిపించుకునేలా వ్యవహరిస్తాము.టీడీపీ ప్రజా పక్షపాతి.గత ప్రభుత్వం లాగా దాడులు చేసే సంస్కృతి లేదు.ఉమ్మడి జిల్లాలో సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తాము.ఉమ్మడి జిల్లాల్లో యంగ్ అండ్ డైనమిక్ కలెక్టర్ లను నియమించడం జరిగింది.ఒకటవ తేదీ 65 లక్షల పెన్షన్లు ఇచ్చిన ఘనత టీడీపీ ప్రభుత్వానిది.వైసిపీ నిరుద్యోగుల పొట్ట కొట్టింది.టీడీపీ ప్రభుత్వం ఏర్పడ్డాక మొట్టమొదటి గా డిఎస్సి విడుదల చేసి నోటిఫికేషన్ లు ఇచ్చాము.స్మగ్లర్లను యాంటీ సోషల్ ఎలిమెంట్స్ ను ప్రోత్సాహంచే ప్రసక్తే లేదు.ప్రాజెక్టను త్వరగతిన పూర్తి చేస్తాము.ప్రజలకు మేలు జరిగే ఏ పథకాన్ని ఆపే ప్రసక్తే లేదు.గత ప్రభుత్వం రైతుల కూ అన్యాయం చేసింది.ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి పోలవరం పనులను పరిశీలించారు.ప్రజలు అన్ని గమనిస్తున్నారు. ప్రజలు అఖండ మెజారిటీ తో కూటమి ప్రభుత్వాన్ని గెలిపించారు.స్థానిక సంస్థల బలోపేతమే కృషి గా పనిచేస్తాము.గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా పనుచేస్తాము.రైతు భరోసా కేంద్రాలు చివరి క్షణాల్లో నిర్మించారు.లోటు బడ్జెట్ లో ప్రభుత్వం ఏర్పడినా ఒకటవ తేదీ పెన్షన్లు పంపిణీ చేసాము.

# రోడ్డు భద్రతా నియమాల పట్ల అవగాహణ కలిగి ఉండాలి



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 09 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ మరియు గుంటూరు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వారి సూచనల మేరకు మంగళవారం స్థానిక పట్టణ కోర్టుల సముదాయము నందు కోర్టు సిబ్బందికి, న్యాయవాదులకు, న్యాయవాద గుమస్తాలకు, ప్యానల్ లాయర్లకు, పారా లీగల్ వాలంటీర్లకు ద్విచక్ర వాహనాలు మరియు పిలియన్ డ్రైవర్ల వినియోగదారులు హెల్మెట్ ఉపయోగించడం పట్ల అవగాహన సదస్సును నిర్వహించటం జరిగింది. ఈ సదస్సులో బాపట్ల చైర్మన్ మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ మరియు ఆరవ అదనపు జిల్లా జడ్జి కె.పి.బాలాజీ అవగాహన సదస్సు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని, ట్రిపుల్ రైడ్ చేయరాదని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపరాదనే మొదలగు వాటి పట్ల అవగాహన కల్పించడం జరిగింది. ఈ అవగాహన సదస్సుకు బాపట్ల సీనియర్ డివిజన్ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి జి.వాణి, బాపట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి .సత్యప్రసాద్, మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎన్. ప్రసన్న కుమారి, బాపట్ల ట్రాఫిక్ ఎస్ఐ కె .సుధాకర్, , అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఎమ్. శ్యామలాదేవి, న్యాయవాదులు, ప్యానల్ లాయర్స్, పారా లీగల్ వాలంటీర్లు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# మండల తహసీల్దార్‌కు వినతి పత్రం



రాయల్ జర్నలిజం (లక్కిరెడ్డిపల్లి) జులై 09 : మండల కేంద్రమైన లక్కిరెడ్డి పల్లి పరిధి లోనిడాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ఇన్ ఛార్జ్ ప్రిన్సిపాల్ విజయ అడ్మినిస్ట్రేషన్ పరంగా సమస్యలు, క్యాంపస్ క్వార్టర్స్ లో ప్రిన్సిపాల్ నివసించకుండా విద్యార్థులకు విద్య భోజనము (నాణ్యమైన) సరిగ్గా అందించక పోవడం, విద్యార్థులకు క్రమశిక్షణ లేక పోవడము, విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పరోక్షంగా తగ్గిపోవడం 2023- 24 విద్యా సంవత్సరంలో 10 వ తరగతిలో సుమారు 20 మంది ఫెయిల్ కావడము గమనార్హం అని సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మండల తహసిల్దార్ కు హ్యూమన్ రైట్స్ సంస్థ సభ్యులు వినతి పత్రాన్ని అందించారు.కొందరు టీచర్లు స్టడీ డ్యూటీలు, నైట్ స్టే డ్యూటీలు చేయకుండా గెస్ట్ ఫ్యాకల్టీ సిబ్బందితో చేయించడం, స్పెషల్ టీచర్స్ తో (మౌఖిక ఆదేశాలు) క్యాంపస్ ఇన్ ఛార్జ్ ఇవ్వడము. పై విషయాలను జిల్లా సమన్వయ అధికారిణి మాధవీలత దృష్టికి అనేక సార్లు తీసుకపోయినప్పటికి ఇన్ ఛార్జ్ ప్రిన్సిపాల్ పై ఎటువంటి చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారని వారు పత్రంలో పేర్కొన్నారు. ఇన్ ఛార్జ్ జిల్లా సమన్వయ అధికారిణి సి.యు. జి. నెంబరు గత నెల నుంచి పని చేయక పోవడము దారుణమైన విషయం. ఉమ్మడి జిల్లాకు 24 క్యాంపస్ లకు ఇన్ ఛార్జ్ పిల్లల తల్లి దండ్రులు పోన్ చేసినప్పటికీ పని చేయక పోవడం, కొంత మంది ఇన్ ఛార్జ్ ప్రిన్సిపాల్ ల సియుజి ఫోన్ నెంబర్లు పనిచేయలేదని తెలిపారు. డాక్టర్ బిఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాల లక్కిరెడ్డిపల్లి. సుప్రీం సేవా సంస్థ సెక్యూరిటీ గార్డులు సంఖ్య ఇన్ ఛార్జ్ ప్రిన్సిపాల్ తగ్గించారు. పాఠశాల,కళాశాల ప్రహరీ గోడ చాలవరకు పడి పోవడము విద్యార్థుల కు రక్షణ లేకుండా పోవడము, సెక్యూరిటీ గార్డులు కు విధులు నిర్వహించడానికి ఒక గది అసంపూర్తిగా నిర్మించి వున్నారు ఆ గది అసంపూర్తిగా వున్నందున మీడియా వారు ప్రశ్నించగా వారిపై ఇన్ ఛార్జ్ ప్రిన్సిపాల్ వాగ్వాదం చేస్తూ అడిగే దానికి మీరు ఎవరు పొంతనలేని సమాధానము చెబుతూ కాలయాపన చేయడం పలు సమస్యల కు పరిష్కారము చేయవలెనని కోరారు.

# మోడల్ స్కూల్లో ఆకస్మిక తనిఖీ



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 09 : మోడల్ స్కూల్ నందు విద్యార్థుల తల్లితండ్రుల కోరిక మేరకు ఆహారాన్ని పరిశీలించడానికి వెళ్లిన తంబళ్లపల్లె నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పోతుల సాయినాథ్ ఆహారాన్ని స్వయంగా తానే తిని పరిశీలించారు ఉపాధ్యాయులకి చిన్న పిల్లల ఆహారం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా విన్నవించడం జరిగింది అలాగే ఉ పాధ్యాయులకి ఎటువంటి సమస్యలున్న తమ వద్దకు తీసుకు రావలసిందిగా కోరుచున్నా అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కరించబడాలి

## జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి




రాయల్ జర్నలిజం ( రాజంపేట ) జూలై 09 : ప్రజల సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కరించబడాలని, మండలాలలో ఎటువంటి సమస్యలు ఉన్న ఉన్నా, దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, మంగళవారం మధ్యాహ్నం రాజంపేట ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డిఓ తో పాటు రాజంపేట డివిజన్ పరిధిలోని తహసిల్దార్లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్ ఎల్ ఏ పరిధి దాటిన సమస్యలు, సిసిఆర్సి కార్డులు తదితరు అంశాలపై దృష్టి సారించి త్వరగా వాటన్నిటిని పరిష్కరించాలన్నారు. వారం వారం మండల తాసిల్దార్లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించాలని ఆర్డీవోని ఆదేశించారు. ఈ సమావేశంలో రాజంపేట ఆర్డిఓ మోహన్ రావు రాజంపేట డివిజన్ పరిధిలోని తాసిల్దార్లు పాల్గొన్నారు.

# ప్రజలకు అండగా నిలుస్తా



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 09 : ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రభుత్వం కృషిచేస్తోందని బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మ అన్నారు. గత ఐదేళ్లు ఎలాంటి భరోసా లభించక సామాన్యులు అనేక కష్టాలు ఎదుర్కొన్నారు. తమ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో అర్థంకాక సతమతమయ్యారు. అలాంటివారు బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మని వారి క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ ప్రజలు నేరుగా కలిసి తమ సమస్యలను విన్నవిస్తున్నారు. పెన్షన్ ల కోసం వృద్ధులు, వికలాంగులు, మహిళలు, ఉద్యోగాల కోసం యువత, సమస్యల పరిష్కారం కోసం వివిధ విభాగాల ఉద్యోగాలు, విద్య, వైద్య సాయం కోసం సామాన్యులు, తాము ఎదుర్కొంటున్న కష్టాల నుంచి గట్టెక్కేందుకు బాధితులు పెద్దఎత్తున తరలివచ్చిన వారికీ ప్రతి ఒక్కరి విజ్ఞప్తి స్వీకరించి ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ హామీ ఇచ్చాను. దీంతో సామాన్యులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# బాలికా సదనము నందు జరుగుతున్న అడ్మిషన్లు

రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 09 : బాపట్ల పట్టణం నందు గల మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న బాలికా సదనము నందు 30 సీట్లు ఖాళీలు ఉన్నట్లుగా బాలికా సదనం పర్యవేక్షకురాలు ఎస్. సుబ్బలక్ష్మి మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న బాలికల కు అడ్మిషన్స్ ఇవ్వబడుతున్నవని, అన్ని కులాల వారు అర్హులని వివరించారు. 6 సంవత్సర ములు నుండి 12 సంవత్సరాల వయసు గల బాలికలు అర్హులని తెలిపారు. అనాధలు, పార్శిక అనాధలు మరియు ఆర్థికంగా వెనుకబడిన వారు అర్హులన్నారు. ఈ వసతి గృహము నందు ఉ చిత భోజనం, ఆడుకోవడానికి ప్లేగ్రౌండ్, ఆహ్లాదకరమైన వాతావరణంతో ఇతర సదుపాయాలు కల్పించ బడుతున్నవని వివరించారు. అర్హత కలిగిన బాలికలు ఈ సదుపాయాన్ని వినియో గించుకోవాలని కోరారు.

# ఆంధ్రా బార్డర్ లో ఎంపీ సుధాకర్ రెడ్డి పేరుతో 50 వేల మందికి లిక్కర్ పార్టీ, ఓరి నాయనో ?

ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నికల్లో ఎంపీగా ఎన్నికైన చిక్కబళ్లాపూర్ బీజేపీ లోక్‌సభ సభ్యుడు, కర్ణాటక మాజీ మంత్రి డాక్టర్ కే సుధాకర్ ను గెలిపించిన బీజేపీ-జేడీఎస్ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం తీవ్ర వివాదాలకు కారణం అయ్యింది. బెంగళూరు నగర శివార్లలోని నెలమంగళలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజలకు ఉచితంగా మద్యం, మాంసాహారం భోజనం పంపిణీ చెయ్యడం తీవ్ర చర్చకు కారణం అయ్యింది. ప్రజలు ఉచిత మద్యం, చికెన్ బిర్యానీలు, మటన్ బిర్యానీల కోసం కేకలు వేస్తూ హంగామా వేయడంతో ఈ కార్యక్రమం గందరగోళంగా మారింది.

# మోదీని ఫిక్స్ చేసిన రాహుల్..!



న్యూఢిల్లీ : లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మణిపూర్ పర్యటనలో ఉన్నారు. తన పర్యటనలో రాహుల్ గాంధీ హింసాకాండ బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మణిపూర్‌లో పరిస్థితి చాలా దారుణంగా ఉందన్న రాహుల్ గాంధీ.. ప్రధాని మోదీ ఇక్కడికి వచ్చి ఉండాల్సిందని అన్నారు. ప్రధాని మోదీ మణిపూర్‌కు వచ్చి ప్రజలకు విశ్వాసం భరోసా కల్పించాలని చెప్పారు. తన పర్యటనలో రాహుల్ గాంధీ కష్టాల్లో ఉన్న ప్రజల సమస్యలను విన్నారు. మణిపూర్‌లోని రెండు లోక్‌సభ స్థానాలను కాంగ్రెస్ గెలుచుకున్న తర్వాత రాహుల్ గాంధీ మణిపూర్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. రాహుల్ ఇప్పటి వరకు మణిపూర్‌లో మూడుసార్లు పర్యటించారు. గత ఏడాది మే 3న కుల హింస చెలరేగిన కొంతకాలం తర్వాత రాష్ట్రాన్ని సందర్శించారు. దీని తరువాత, జనవరి 2024 లో, ఆనై మణిపూర్ నుండి భారత్ జోడో న్యాయ యాత్రను కూడా ప్రారంభించారు. తాజాగా రాహుల్ గాంధీ జూలై నెలలో మణిపూర్ రాష్ట్ర పర్యటనకు వచ్చారు. ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ మీడియాతో మాట్లాడుతూ హింసాత్మకమైన మణిపూర్‌కు ప్రధాని మోదీ రావడం చాలా ముఖ్యమని అన్నారు. ఇదే విషయాన్ని పార్లమెంట్‌లో కూడా ప్రస్తావించిన రాహుల్.. ప్రధాని మోదీ మణిపూర్ ప్రజల మాట వినాలని డిమాండ్ చేశారు. మణిపూర్‌లో ఏమి జరుగుతుందో అర్థం చేసుకోవడానికి ప్రయత్నించాలని చెప్పిన రాహుల్... భారత దేశం గర్వించదగ్గ రాష్ట్రంగా మణిపూర్‌ను అభివర్ణించారు. ఇలాంటి కష్ట సమయాల్లో ప్రధాని మణిపూర్ వచ్చి ఇక్కడి బాధితులకు భరోసా ఇచ్చి ఉండాల్సిందని అన్నారు. ఒక రెండ్రోజుల సమయం తీసుకుని వచ్చి మణిపూర్ కష్టాలను వినాలని ప్రధాని కోరుతున్నట్లు రాహుల్ చెప్పారు. ఇది మణిపూర్ ప్రజలకు ఊరటనిస్తుందని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ సోమవారం తన పర్యటనలో భాగంగా మీడియాతో మాట్లాడారు . విలేకరుల సమావేశం అనంతరం జర్నలిస్టుల ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు. తాను చెప్పేది గౌరవించాలని, స్పష్టమైన సందేశం ఇవ్వడానికే తాను మణిపూర్ రాష్ట్రానికి వచ్చినట్లు రాహుల్ పేర్కొన్నారు. అంతే తప్ప సమస్యల నుంచి దారి మళ్లించే ప్రశ్నలకు సమాధానం చెప్పేందుకు రాలేదని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ సోమవారం మణిపూర్‌లోని జిరిబామ్ మరియు చురచంద్‌పూర్ జిల్లాల్లోని సహాయక శిబిరాలను సందర్శించి అక్కడ నివసిస్తున్న ప్రజలతో మాట్లాడారు. గత ఏడాది మే నెలలో రాష్ట్రంలో మైతీ, కుకీ అనే రెండు వర్గాల మధ్య కుల హింస మొదలైంది. హింసాకాండలో 200 మందికి పైగా చనిపోయారు. లక్షలాది మంది ప్రజలు సహాయక శిబిరాల్లో ఉండాల్సి వస్తోంది. వారిని కలిసి ధైర్యం చెప్పే ప్రయత్నం చేశారు. రెండు వర్గాలకు చెందిన ఘర్షణలో తమవారిని కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న వారిని ఓదార్చారు రాహుల్ గాంధీ. "నేను మణిపూ ర్‌కి చెప్పాలనుకుంటున్నాను, నేను మీ సోదరుడిగా ఇక్కడకు వచ్చాను. మణిపూర్‌లో శాంతిని నెలకొల్పడానికి మీతో కలిసి పని చేయాలనుకుంటున్నాను" అని రాహుల్ గాంధీ బాధితులతో చెప్పారు.

# జోరువానలు.. పెరుగుతున్న గోదావరి ఉధృతి, ఆ మండలాల్లో ఆందోళన




అమరావతి : ఏపీ తెలంగాణ రాష్ట్రాలలో పశ్చిమ, మధ్య బంగాళాఖాతం, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరం మీదుగా కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం కారణంగా వర్షాలు కురుస్తున్న విషయం తెలిసిందే. జూలై 8వ తేదీ నుంచి 11వ తేదీ వరకు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఇక మరోవైపు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిరోజు ఏ జిల్లాలో వర్షం నమోదవుతుంది అన్న వివరాలను వెల్లడిస్తోంది. ఈరోజు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించిన వివరాల ప్రకారం ఉత్తరకోస్తా తీరం మీదుగా ఆవర్తనం విస్తరించి ఉంది. దీనిప్రభావంతో నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురంమన్యం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, శ్రీసత్యసాయి, వైయస్ఆర్, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన మోస్తరువర్షాలు కురిసే అవకాశం ఉంది. అలాగే విశాఖ, కాకినాడ, కోనసీమ, ఉభయగోదావరి, ఏలూరు, కృష్ణా, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఎక్కువగా పిడుగులు పడే అవకాశం ఉందని వెల్లడించిన క్రమంలో పిడుగులు విషయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, చెట్ల కిందకు వెళ్లకూడదని, ఉరుములు మెరుపులు వస్తున్న సమయంలో మొబైల్ ఫోన్లను ఉపయోగించకూడదని పేర్కొంది. ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు పడుతున్నప్పుడు పొలాల్లో పనిచేసే రైతులు, కూలీలు, పశు-గొర్రెల కాపరులు చెట్లు క్రిందకు వెళ్లడం ఏమాత్రం శ్రేయస్కరం కాదని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది . వర్షాల విషయంలో కచ్చితంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వెల్లడించింది. ఇక మరోవైపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో పాటు, ఎగువన కరుస్తున్న వర్షాలకు గోదావరి ఉధృతి పెరిగింది. ధవళేశ్వరం వద్ద 10 అడుగులకు పైగా వరద ఉధృతి కొనసాగుతుంది. ధవళేశ్వరం వద్ద గోదావరి నదిపై ఉన్న 60 గేట్లను 0.25 మిల్లీమీట్లర మేర ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు అధికారులు. అయితే పెరుగుతున్న గోదావరి వరద కారణంగా ముంపుకు గురయ్యే ప్రమాదం ఉన్న అల్లూరి సీతారామరాజు జిల్లా, దేవీపట్నం, చింతూరు, కూనవరం , ఏటపాక, వీఆర్ పురం మండలాల ప్రజలు ఆందోళనలో ఉన్నారు.

# సెంట్రల్ జైల్లో ఒకే సెల్ లో హీరో, హీరోయిన్ ?, అక్కడా వదల్లేదా, సీసీటీవీ క్లిప్పింగ్ లో ?



న్యూఢిల్లీ : శ్యాండిల్ వుడ్ ఛాలెంజింగ్ స్టార్ దర్శన్ తూగుదీప అలియాస్ దర్శన్ కొంతకాలం క్రితం అతని స్నేహితురాలు, నటి పవిత్ర గౌడకు అసభ్యకరమైన సందేశాలు పంపాడనే ఆరోపణలతో రేణుకాస్వామి అనే యువకుడిని హత్య చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. హత్యకేసులో నిందితులుగా పరప్పన అగ్రహార సెంట్రల్ జైల్లో ఉన్న హీరో దర్శన్, నటి పవిత్ర గౌడ్ ఒకే సెల్ లో ఉన్నారని ఆరోపణలు రావడం కలకలం రేపుతోంది. బెంగళూరు నగర శివార్లలోని పరప్ప అగ్రహార సెంట్రల్ జైలులో హీరో దర్శన్, హీరోయిన్ పవిత్ర గౌడ ఒకే సెల్ లో కాలం గడుపుతున్నారని ఆరోపణలు రావడం కర్ణాటకలో తీవ్ర చర్చకు దారితీసింది. హత్య కేసులో అరెస్టు అయిన ఏ1 ఆరోపి పవిత్ర గౌడ, ఏ2 ఆరోపి హీరో దర్శన్ ఇద్దరూ సెంట్రల్ జైల్లో ఒకే గదిలో ఉన్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. డబ్బులు ఉంటే పరప్ప అగ్రహార జైలులో ఇలాంటి సాధ్యం అవుతాయని మరోసారి వెలుగు చూడటం హాట్ టాపిక్ అయ్యింది. పరప్పన అగ్రహార సెంట్రల్ జైల్లో ఉన్న హీరో దర్శన్ కు అన్ని రకాల సేవలు, రాచమర్యాదలు అందుతున్నాయని గత మూడు వారాల నుంచి ఆరోపణలు వినిపిస్తున్నాయి. పరప్ప అగ్రహార సెంట్రల్ జైలుపై ఆరోపణలు రావడం ఇప్పుడు కొత్తకాదు. పరప్పన అగ్రహార సెంట్రల్ జైల విషయంలో గతంలో ఐపీఎస్ అధికారి డి. రూప అనేక ఆరోపణలు చేశారు. కొన్ని సంవత్సరాల క్రితం పరప్పన అగ్రహార సెంట్రల్ జైలులో ఆకస్మికంగా సోదాలు చేసిన డి. రూప జైలులోని బ్యారెక్ ల్లో గంజాయి, గంజాయి, కత్తులు, చాకులు వంటి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఆ సందర్భంలో అక్రమాస్తుల కేసులో జైలు శిక్ష అనుభవిస్తున్న తమిళనాడు దివంగత ముఖ్యమంత్రి జయలలిత ప్రాణస్నేహితురాలు శశికళ నటరాజన్ కు రాచమర్యాదలు అందుతున్నాయని ఐపీఎస్ అధికారిణి డి రూప ఆరోపణలు చెయ్యడం అప్పటి కర్ణాటక ప్రభుత్వాన్ని కుదిపేసింది. పరప్ప అగ్రహార జైలులో డబ్బులు చెల్లిస్తే ఏమైనా దొరుకుతుందన్న మాట నిజమైందని మరోసారి వెలుగు చూడటం ఇప్పుడు మరోసారి చర్చకు తెరలేపింది. హీరో దర్శన్, అతని గర్ల్ ఫ్రెండ్ పవిత్ర గౌడ ఒకే గదిలో ఉన్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఈ ఆరోపణలను ఖండించడానికి సెంట్రల్ జైలులోని సీసీటీవీ కెమెరాల క్లిప్పింగ్ బయటపెట్టాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు హీరో దర్శన్ చాలా ప్రభావవంతమైన వ్యక్తి. కన్నడ సినిమాల ద్వారా నటుడిగా ఎదిగిన దర్శన్ వందల కోట్ల రూపాయల ఆస్తులు సంపాదించాడని సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. హత్య కేసులో దర్శన్ పరప్ప అగ్రహార సెంట్రల్ జైలుకు చేరిన తర్వాత జైలు లోపల ఆయనకు బిర్యానీలతో పాటు ఆయన కోరుకున్న ఆహార పదార్థాలు అందుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి ఇప్పుడు నటి పవిత్ర గౌడ, హీరో దర్శన్‌లను ఒకే గదిలో ఉంచారని తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఆరోపణలు కూడా సంచలనం సృష్టించాయి. హీరో దర్శన్ ఇప్పుడు పరప్ప అగ్రహార సెంట్రల్ జైల్లో వీవీఐపీ సెల్‌లో ఉన్నట్లు సమాచారం. అందువల్ల పరప్ప అగ్రహారంలోని వీవీఐపీ జైలు గదులకు ప్రత్యేకమైన, అత్యాధునిక భద్రత ఉంది. అదే స్థలంలో సీసీటీవీ కెమెరాలు కూడా ఉన్నాయి. ఇప్పుడు వినిపిస్తున్న ఆరోపణలపై విచారణ జరపాలంటే పరప్ప అగ్రహార సెంట్రల్ జైలులోని వీవీఐపీల గదుల సమీపంలో ఉన్న సీసీటీవీ కెమెరాలను ఉన్నతాధికారులు తనిఖీ చేయాలన్న డిమాండ్ వినిపిస్తోంది.

# రైతులకు గుడ్ న్యూస్ చెప్పిన చంద్రబాబు సర్కార్.. అకౌంట్లలోకి రూ.20 వేలు అప్పుడే



అమరావతి : ఏపీలో రైతులకు శుభవార్త. పెట్టుబడి సాయం రూ.20 వేలు అందించేందుకు ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. ఇందుకుగాను ప్రత్యేక పోర్టల్ అందుబాటులోకి తేనుంది. అందులో వివరాలు పొందుపరిస్తే సాగు పెట్టుబడి కింద రూ.20 వేలు అందించనుంది. ఎన్నికల హామీల్లో భాగంగా సాగు పెట్టుబడి సాయాన్ని రూ.13,500 నుంచి 20 వేలకు పెంచుతామని చంద్రబాబు హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా 'అన్నదాత సుఖీభవ' పేరిట సాయం అందిస్తామని చెప్పుకొచ్చారు. ఇప్పుడు ఈ పథకం అమలుకు శ్రీకారం చుడుతున్నారు.


**ఐదేళ్లుగా రూ. 13,500..**

గత ఐదు సంవత్సరాలుగా వైయస్సార్ రైతు భరోసా, పీఎం కిసాన్ సామ్మాన్ నిధి పేరిట పెట్టుబడి సాయాన్ని అందించారు. రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రూ.7,500, కేంద్ర ప్రభుత్వ వాటాగా రూ.6 వేలు అందించేవారు. రాష్ట్ర ప్రభుత్వ వాటాను రెండు విడతల్లో, కేంద్ర ప్రభుత్వ వాటాను మూడు విడతల్లో అందజేసేవారు. అయితే ఇప్పుడు అన్నదాత సుఖీభవ ఎన్ని విడతల్లో అందిస్తారో చూడాలి. అయితే కేవలం రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా రూ.14 వేలు అందించనుంది. కేంద్ర ప్రభుత్వం సైతం తన వాటాను పెంచనున్నట్లు తెలుస్తోంది.

**ఎన్నికల్లో హామీ మేరకు..**

2019 ఎన్నికలకు ముందు సాగు పెట్టుబడి సాయం కింద రైతులకు 15 వేల రూపాయలు అందిస్తానని జగన్ ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వంతో పని లేకుండా తానే అంత మొత్తం అందిస్తానని హామీ ఇచ్చారు. కానీ అధికారంలోకి వచ్చాక రూ.7500 అందించేందుకు మాత్రమే పరిమితం అయ్యారు. అందుకే చంద్రబాబు ఈ విషయంలో స్పష్టమైన ప్రకటన చేశారు. కేంద్ర ప్రభుత్వ వాటా తో కలిపి 20వేల రూపాయలు సాగు సాయం కింద అందిస్తామని హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు ఇప్పుడు ఇచ్చేందుకు కార్యాచరణ ప్రారంభించారు. ఖరీఫ్ ప్రారంభం దృష్ట్యా రైతుల ఖాతాల్లో నగదు జమ చేసేందుకు సిద్ధపడుతున్నారు. ఇందుకుగాను ప్రత్యేక పోర్టల్ రూపొందించారు. అందులో వివరాలు నమోదు చేస్తే.. అర్హత ఉంటే నగదు సాయం అందుతుంది. రైతులు పత్రాలు సిద్ధం చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

# ప్రధాని మోదీ పర్యటన.. రష్యా సంచలన నిర్ణయం



న్యూఢిల్లీ : ప్రధాని మోదీ రష్యా పర్యటన రెండో రోజు కొనసాగుతోంది. దాదాపు ఐదేళ్ల తరువాత రష్యా పర్యటనకు వెళ్లారు మోదీ. మోదీ పర్యటనతో రష్యా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తమ సైన్యంలో పనిచేస్తున్న భారతీయులను రిలీవ్ చేసేందుకు పుతిన్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కాగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ప్రధాని నరేంద్ర మోదీ భేటీ అయ్యారు. భారత దేశ సైనికులను రష్యా సైన్యం విధుల్లో నుంచి రిలీఫ్ చేయాలని కోరారు. మోదీ అడిగిన దానికి సానుకూలంగా స్పందించిన పుతిన్ ఈ నిర్ణయం తీసుకున్నారు. కాగా ఇటీవల జరిగిన రష్యా, ఉక్రెయిన్ యుద్ధం సమయంలో సైనికుల కొరత రావడంతో రష్యాలో నివాసం ఉంటున్న భారతీయులను అక్కడి ప్రభుత్వం తమ ఆర్మీలో రిక్రూట్ చేసుకుంది. ఇద్దరు వ్యక్తుల మరణానంతరం రష్యా-ఉక్రెయిన్ వివాదంలో రిక్రూట్ అయిన భారతీయుల సమస్యను త్వరితగతిన విడుదల చేయాలని కోరుతూ భారతదేశం గట్టిగా లేవనెత్తుతుందని భావించారు. జూలై 4న షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ సమ్మిట్‌కు ముందు విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ తన రష్యా కౌంటర్ సెర్గీ లావ్‌రోవ్‌తో ఈ విషయాన్ని గట్టిగా లేవనెత్తారు. రష్యన్ ఆర్మీలో చేరేందుకు భారతీయులు మోసపోయారు. రష్యా, ఉక్రెయిన్ మధ్య జరుగుతున్న ఘర్షణలో రష్యా సైన్యం రిక్రూట్ చేసుకున్న ఇద్దరు భారతీయులు మరణించారని విదేశాంగ మంత్రిత్వ శాఖ జూన్‌లో పేర్కొనడం గమనార్హం. రష్యా సైన్యంతో ఉన్న భారతీయ పౌరులందరినీ ముందస్తుగా విడుదల చేసి, తిరిగి వచ్చే అంశాన్ని భారత్ చేపట్టింది. రష్యా సైన్యంలో సహాయక సిబ్బందిగా పనిచేస్తున్న భారతీయ పౌరుల్లో 10 మంది భారతదేశానికి తిరిగి వచ్చినట్లు MEA ఏప్రిల్‌లో ధృవీకరించింది. లాభదాయకమైన ఉద్యోగాల సాకుతో ఉక్రెయిన్‌కు వ్యతిరేకంగా జరిగిన యుద్ధంలో రష్యా సైన్యం కోసం పోరాడుతున్న దాదాపు 20 మందిని మోసగించారని ఆరోపించారు.

**ప్రధాని మోదీతో పుతిన్ అనధికారిక చర్చలు జరిపారు**

ఇంతలో, నోవో-ఒగారియోవోలోని రష్యా అధ్యక్షుడి అధికారిక నివాసంలో పుతిన్, ప్రధాని మోదీ అనధికారిక చర్చలు జరిపారు, అక్కడ భారత నాయకుడిని తిరిగి ఎన్నికైనందుకు అభినందించారు. మోదీ సుదీర్ఘ అంకితభావం, సమర్థవంతమైన పాలన దీనికి కారణమని పేర్కొన్నారు. మోదీ శక్తివంతమైన నాయకత్వం, వినూత్న ఆలోచనలు.. భారతదేశానికి, అక్కడి ప్రజలకు ప్రయోజనకరమైన ఫలితాలను అందించగల సామర్థ్యాన్ని పుతిన్ హైలైట్ చేశారు.

# యాసిడ్ వర్షం అంటే ఏంటి? ఎలా వస్తుంది?



అమరావతి : సాధారణ వర్షం కంటే యాసిడ్ వర్షం భిన్నమైన లక్షణాలను కలిగి ఉంటుంది. యాసిడ్ వర్షం అనేది సల్ఫ్యూరిక్ లేదా నైట్రిక్ యాసిడ్ వంటి ఆమ్ల భాగాలను కలిగి ఉంటుంది. దీనినే యాసిడ్ వర్షం లేదా ఆమ్లవర్షం అంటారు. ఇది వాతావరణం నుంచి తడి లేదా పొడి రూపంలో నేలపైకి వస్తుంది. వర్షం రూపంలో కాకుండా మంచు, పొగమంచు, వడగళ్లు లేదా ఆమ్ల ధూళి రూపంలో కూడా కొన్నిసార్లు జరుగుతుంది. ఆమ్ల వర్షం విషయానికి వస్తే గాలిలో కొన్ని కాలుష్య కారకాలు ఉంటాయి. ఇవి ఆమ్లంగా మారతాయి. దీనిని ఆమ్ల నిక్షేపణ అని కూడా పిలుస్తారు. ఇతర రూపం పొడి నిక్షేపణ, వాయువులు, ధూళి కణాలు ఆమ్లంగా మారినప్పుడు సంభవిస్తుంది. యాసిడ్ నిక్షేపణ భవనాలు, కార్లు, చెట్లు, నీటి వనరులపై పడిపోతుంది. అయితే ఇది నైట్రోజన్ ఆక్సైడ్లు, సల్ఫర్ డయాక్సైడ్ వాతావరణంలోకి విడుదలైనప్పుడు గాలి వాటిని తీసుకెళ్లినప్పుడు ఆమ్ల వర్షం సంభవిస్తుంది. అవి ఆక్సిజన్, నీరు, ఇతర రసాయనాలతో చర్య జరిపి నైట్రిక్, సల్ఫ్యూరిక్ ఆమ్లాలను ఏర్పరుస్తాయి. నైట్రోజన్ ఆక్సైడ్లు, సల్ఫర్ డయాక్సైడ్ అగ్ని పర్వతాల వంటి సహజ వనరుల నుంచి తక్కువగా వస్తుంది. మిగతావి ఎలక్ట్రిక్ పవర్ జనరేటర్లు, వాహనాల తయారీ, చమురు శుద్ధి కర్మాగారాలు, ఇతర పరిశ్రమల నుంచి వస్తాయి. వీటి వల్ల సరస్సులు, నదులు ప్రభావితం అవుతాయి. యాసిడ్ సెన్సిటివ్ ప్రాంతాల నేలలు తక్కువ బఫరింగ్ సామర్థ్యం లేదా తక్కువ యాసిడ్ న్యూట్రలైజింగ్ కెపాసిటీ ఉంటుంది. అలాగే అధిక ఆమ్లత్వం మౌళిక పాదరసం మిథైల్ మెర్క్యూరీగా మారడాన్ని పెంచుతుంది. మిథైల్ పాదరసం సాంద్రతలు హానికరమైన స్థాయికి పెరుగుతాయి. ప్రభుత్వ అధికారులు తాజా, సముద్ర జలాల నుంచి చేపల వినియోగాన్ని తగ్గించాలని సిఫార్సు చేస్తున్నారు. వీటివల్ల ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా అనేక చెట్ల జాతుల క్షీణతకు కూడా దారితీస్తుంది.

# నగరవాసులకు గుడ్ న్యూస్.. మరో కొత్త స్టోర్ ఓపెన్.. ఎక్కడంటే?



అమరావతి : ప్రస్తుత నగరంలోని జనాభతో పాటు మాల్స్ సంఖ్య కూడా రోజు రోజుకి పెరిగిపోతుంది. ఎన్నాడు లేని విధంగా ఇప్పుడు ఈ మాల్స్ డిమాండ్ భారీగా పెరిగిపోతుంది. ఎందుకంటే..ఇప్పుడు చాలామంది నిత్యవసర సరుకులు దగ్గర నుంచి ఎలక్ట్రాకిల్ వస్తువులు వరకు ఇలా ప్రతిది షాపింగ్ మాల్స్, డిమార్ట్స్ కొనుగోలు చేయడం ప్రారంభించారు. అయితే మొదట్లో ఎక్కువ సంపాదన ఉన్న వాళ్లు మాత్రమే ఈ మాల్స్ కు వెళ్లి షాపింగ్ చేసేవారు. కానీ, ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. అందరూ ఈ మాల్స్ లో షాపింగ్ చేయడం ఫ్యాషన్ అయిపోయింది. దీంతో ఇప్పుడు మాల్స్ డిమాండ్ అనేది చాలా ఎక్కువైంది. ఇకపోతే నగరవాసులకు ఈ మాల్స్ సంస్కృతి కొత్తమీ కాదు.. ఎందుకంటే.. ఎప్పటి నుంచి ఈ మాల్స్ ట్రెండ్ అనేది కొనసాగుతునే ఉంది. ఇక అందుకు తగ్గట్టుగానే ఇప్పటికే నగరంలో జీవీకే, ఫోరంమాల్, ఇనార్బిట్ మాల్, పీవీఆర్ ఐమాక్స్, నెక్ట్స్ గలేరియా, అశోక 1, డీమార్ట్, రత్న దీప్, మోర్, జియో మార్ట్, లులు మాల్స్ వంటివి ఉన్నాయి. ఇక వాటిలో నిత్యం చాలామంది షాపింగ్ చేస్తుంటారు. అసలు ఒక్కరోజు కూడా మాల్స్ అనేవి జనసాంద్రత లేకుండా ఖాళీగా ఉండటం అంటూ జరగదు. ఇలాంటి సమయంలో తాజాగా నగరవాసులకు మరో శుభవార్త అందింది. ఎందుకంటే.. నగరంలో నిత్యావసర వస్తువులు విక్రయించే నేషనల్ మార్ద్ తాజాగా ఓపెన్ అయ్యింది. కాగా, ఈ మార్ట్ ను మేడ్చల్ లో 40 వేల చదరపు అడుగుల్లో ఏర్పాటు చేశారు. అయితే ఇక్కడ ఎఫ్ఎంసీజీతో పాటు నిత్యావసర వస్తువులను విక్రయిస్తుంటారు. ఇకపోతే ఈ మార్ట్ లో కిరాణాతోపాటు, పానీయాలు, వ్యక్తిగత సంరక్షణ, స్టేషనరీ, హోమ్, కిచెన్ అప్లయోన్సెన్, కుక్ వేర్, పాదరక్షలు, దుస్తులు వంటివి సరసమైన ధరలకు అందిస్తున్నానమని ఆ నేషనల్ మార్ట్ ఫౌండర్ యశ్ అగర్వాల్ చెప్పారు. అలాగే స్టైల్ మార్ట్ పేరుతో సొంత బ్రాండ్ దుస్తులను అమ్ముతున్నామని పేర్కొన్నారు. అయితే ఇలా నిత్యవసర వస్తువులు దగ్గర నుంచి బ్రాండెడ్ దుస్తులు, పాదరక్షలు వరకు అన్ని ఈ నేషనల్ మార్ట్ లో సరసమైన ధరకు దొరకడమనేది నిజంగా నగరవసులకు ఒక పండగలాంటి వార్తనే చెప్పవచ్చు. మరి, అన్ని రకాల వస్తువులు సరసమైన ధరల్లో అందుబాటులో ఉండే ఈ నేషనల్ మార్ట్ మేడ్చల్ లో ఓపెన్ చేయడంపై మీ అభిప్రాయాలను కామెంట్స్ రూపంలో తెలియజేయండి.

# శేషాచలం అడవుల్లో పుష్ప సినిమా.. ఏం జరిగిందంటే!

అమరావతి :ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎర్ర చందనం స్మగ్లర్ల కోసం వేట కొనసాగుతుంది. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలతో అటవీ అధికారులు, టాస్క్ ఫోర్స్ అధికారులు రంగంలోకి దిగారు.అడవులను జల్లెడ పడుతున్నారు. ముఖ్యంగా శేషాచలం ఫారెస్ట్ లో కూంబింగ్ ఆపరేషన్ చేస్తున్నారు. స్మగ్లర్లను పట్టుకునే ప్రయత్నం చేస్తున్న అధికారులకు సినీ ఫక్కీలో ముచాలు చుక్కలు చూపిస్తున్నాయి .మొన్నటికి మొన్న కడప జిల్లా ఖాజీపేట మండలంలోని పొద్దుటూరు అటవీ ప్రాంతంలో 53ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని,ముగ్గురు స్మగ్లర్లను టాస్క్ ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు. ఇక తాజాగా అన్నమయ్య జిల్లా పీలేరు అటవీ ప్రాంతంలో టాస్క్ ఫోర్సు పోలీసులు ఎర్ర చందనం స్మగ్లింగ్ కు పాల్పడుతున్న గ్యాంగ్ ను పట్టుకునే ప్రయత్నం చేశారు. కేవలం ఒక్కరిని మాత్రమే పట్టుకోగలిగారు. 14ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని, ఒక స్మగ్లర్ ను అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్స్ ఇన్చార్జి, తిరుపతి జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ. శ్రీనివాస్ అధ్వర్యంలో ఆర్ఐ సురేష్ కుమార్ రెడ్డికి చెందిన విష్ణువర్ధన్ కుమార్ టీమ్ రంగంలోకి దిగారు. తిరుపతి హెడ్ క్వార్టర్స్ నుంచి బయలుదేరి అన్నమయ్య జిల్లా కేవీపల్లి మండలం పీలేరు అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేస్తున్నారు.ఎల్లమంద చేరుకుని, మంచాల మంద వైపు కూంబింగ్ చేసుకుంటూ వెళ్లారు. వీరు మారెళ్ల ఫారెస్టు బీటు పరిధిలోని పింఛానది సమీపం చేరుకునే సరికి కొంత మంది వ్యక్తులు తలలపై ఎర్రచందనం దుంగలు మోసుకుని వెళుతూ కనిపించారు. టాస్క్ ఫోర్సు పోలీసులు వారిని హెచ్చరించి చుట్టు ముట్టే ప్రయత్నం చేయగా, వారు దుంగలను పడేసి పారిపోయారు. సినీ ఫక్కీలో వారిని వెంబడించిన పోలీసులు కేవలం ఒక్క స్మగ్లర్ ను పట్టుకోగలిగారు.అతనిని తమిళనాడు, వేలూరు జిల్లా ఆనైకట్టు ప్రాంతానికి చెందిన బలరామన్ పెరియస్వామిగా గుర్తించి అరెస్టు చేశారు. అక్కడ పడి ఉన్న 14ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. పారిపోయిన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. పట్టుబడిన వ్యక్తిని, ఎర్రచందనం దుంగలను తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తీసుకుని వచ్చి కేసు నమోదు చేశారు. అతని నుండి కూపీ లాగుతున్నారు. ఈ ఎర్రచందనం గ్యాంగ్ వెనుక ఉన్నవారిని పట్టుకునే పనిలో ఉన్నారు.

# అమరావతిలో రాజధానిపై జనసేన నేత బొలిశెట్టి సత్య క్లారిటీ !



అమరావతి : ఏపీలో తాజాగా అధికారంలోకి వచ్చిన కూటమి సర్కార్ అమరావతిలో రాజధాని పనుల్ని వేగవంతం చేసేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో జనసేన పార్టీ నేత బొలిశెట్టి సత్యనారాయణ చేసిన ఓ సూచన చర్చనీయాంశమైంది.గతంలో ఉత్తరాఖండ్, ఢిల్లీ వంటి నగరాల్లో నదీ ప్రవాహాలకు సమీపంలో రాజధాని కట్టడాలు నిర్మించడం వల్ల జరిగిన నష్టాన్ని గుర్తు చేస్తూ అమరావతిలో ఆ మేరకు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వానికి ఆయన సూచించారు. కానీ దీనిపై వైసీపీ అనుకూల మీడియా గ్రూపుల్లో అమరావతి రాజధానికి వ్యతిరేకంగా గళమెత్తి చంద్రబాబు, పవన్ మధ్య చిచ్చు పెట్టారంటూ ప్రచారం జరుగుతోంది.దీనిపై జనసేన నేత బొలిశెట్టి సత్యనారాయణ స్పందించారు. ఓ వైసీపీ అనుకూల యూట్యూబ్ ఛానల్లో ఈ మేరకు తన వ్యాఖ్యలను వక్రీకరిస్తూ ప్రసారం చేసిన కథనంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ బొలిశెట్టి ఎక్స్ లో సుదీర్ఘ పోస్టు పెట్టారు. ఇందులో అమరావతి రాజధానిపై తన స్టాండ్ స్పష్టం చేస్తూనే, గతంలో తాను చేసిన సూచన వెనుక ఉద్దేశాన్ని కూడా మరోమారు వెల్లడించారు. అంతే కాదు వైసీపీ ఫేక్ ప్రచారంపైనా ఆయన మండిపడ్డారు.కొన్ని వందల డిబేట్లలో తాను విశాఖపట్నం వాసినై ఉండి రాజధాని అమరావతిలోనే కట్టాలి అని చెప్పిన సాక్ష్యాలు దాఖలాలు ఉన్నాయని, అలానే అమరావతి రాజధాని అని నిర్ణయించాక రాజధాని విశాఖపట్నంలో కట్టాలని తానెప్పుడూ డిమాండ్ చేయలేదని బొలిశెట్టి సత్య స్పష్టం చేశారు. ఎందుకంటే అమరావతి అన్నది శాసనసభ, శాసనమండలి పూర్తి మద్దతుతో ఏర్పడిన రాజధాని అని, దానిని మార్చడం సాధ్యం కాదని తెలిపారు.అయితే ఆ మధ్య నది పరివాహక ప్రాంతం ప్రాంతంలో కట్టడాలు ఉండడం వల్ల వరదలు వచ్చినప్పుడు అవి కొట్టుకుపోయే ప్రమాదం ఉందని, యమునా నదిలో గంగా నదిలో కొట్టుకుపోతున్న వాహనాల వీడియోని పెడుతూ అటువంటి పరిస్థితి మన కృష్ణ, గోదావరిలో రాకుండా నివారించాలని అలా చేయాలంటే నదీ పరివాహ ప్రాంతాన్ని నదికి వదిలేయాలి అని మాత్రమే చెప్పానని బొలిశెట్టి క్లారిటీ ఇచ్చారు. కాబట్టి మన రాజధాని అమరావతి, దానిని వీలైనంత తొందరగా కట్టాలి అన్నది కూటమి లక్ష్యం.. దీనిని అడ్డుకోవడం సాధ్య కాకనే వైసీపీ పెయిడ్ గోబెల్స్ ప్రచారం చేస్తోందంటూ వెల్లడించారు.

# ఏపీలో అతి ముఖ్యమైన రైలు రద్దు



అమరావతి : ఏపీలోని రైల్వే ప్రయాణికులకు అతి ముఖ్యమైన గమనిక.. అలాగే తిరుమల వెళ్లేవారికి బ్యాడ్‌న్యూస్ అని చెప్పొచ్చు. విశాఖపట్నం నుంచి కడప(17488) మధ్య తిరుగుతున్న తిరుమల ఎక్స్ ప్రెస్ ను అధికారులు ఆగస్టు 5వ తేదీ నుంచి 10వ తేదీ వరకు రద్దు చేశారు.కడప నుంచి విశాఖపట్నం(17487) మధ్య తిరుగుతున్న తిరుమల ఎక్స్ ప్రెస్ ను కూడా ఆగస్టు 6వ తేదీ నుంచి 11వ తేదీ వరకు రద్దుచేశారు. దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని విజయవాడ డివిజన్ లో మూడోలైను నిర్మాణ పనులు జరుగుతున్నాయి. దీనికి సంబంధించి ఇంటర్ లాకింగ్, నాన్ ఇంటర్ లాకింగ్ పనులు జరగాల్సి ఉండటంతో తిరుమలను రద్దుచేశారు.

తిరుమల ఎక్స్ ప్రెస్ తోపాటు మరికొన్ని రైళ్లను రద్దు చేయడంతోపాటు కొన్ని రైళ్లను దారి మళ్లించి నడుపుతున్నారు.

విజయవాడ- గూడూరు (07500) ఈ నెల 15 నుంచి 30వ తేదీ వరకు

గూడూరు- విజయవాడ (07458) ఈ నెల 16 నుంచి 31వ తేదీ వరకు

విజయవాడ- ఒంగోలు (07461) ఈ నెల 16 నుంచి 30వ తేదీ వరకు

ఒంగోలు- విజయవాడ (07462) ఈనెల 16 నుంచి 30వ తేదీ వరకు

విజయవాడ- గూడూరు-విజయవాడ (12743/12744) ఈ నెల 15 నుంచి 30వ తేదీ వరకు

గూడూరు- విజయవాడ-గూడూరు (17259/17260) ఈనెల 16, 23, 24, 30 తేదీల్లో రద్దు.

ఎర్నాకుళం- హౌరా (22878) ఈ నెల 15, 22, 29 తేదీల్లో

సంత్రాగచి- తాంబరం (22841) ఈ నెల 22,29 తేదీల్లో

హౌరా- బెంగళూరు (22863) 22వ తేదీ

మధురై- నిజాముద్దీన్ (12651) ఈ నెల 23,30 తేదీల్లో రద్దు

సమయం మార్చిన రైళ్ల వివరాలు

చెన్నైసెంట్రల్- గయ (12390)16, 30 తేదీల్లో 90 నిముషాలు

తిరునల్వేలి- కత్రా (16787) 15, 29 తేదీల్లో 90 నిముషాలు

ఆదిలాబాద్- తిరుపతి (17406) 15వ తేదీన 60నిమిషాలు

బెంగళూరు- హతియా (18638) ఈ నెల 16న 210 నిమిషాలు

నిజాముద్దీన్- చెన్నైసెంట్రల్ (12612) ఈ నెల 16న 100నిమిషాలు

హౌరా- కన్యాకుమారి (12665) 15న 180నిమిషాలు, 22న 120 నిముషాలు, 29న 90 నిముషాల ఆలస్యంగా నడుస్తాయి.

# రోడ్డుపై బైఠాయించిన పొన్నం ప్రభాకర్.. హైదరాబాద్ మేయర్



హైదరాబాద్ : చారిత్రాత్మక బోనాల పండగ హైదరాబాద్‌లో రంగరంగ వైభవంగా ఆరంభమైంది. గోల్కొండ బోనాల జాతరతో ఈ నెలన్నర రోజుల వేడుకలకు శ్రీకారం చుట్టారు.గోల్కొండలో వెలిసిన జగదంబికా అమ్మవారికి తొలి బోనం సమర్పించారు భక్తులు. అమ్మవారికి తొట్టెలు, ఫలహార బండ్లు, రంగం, బలిగంప ఊరేగింపు వంటి కార్యక్రమాలతో జంటనగరాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ఈ నెల 14వ తేదీన సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి బోనం సమర్పించనున్నారు. 21వ తేదీన పాతబస్తీ లాల్ దర్వాజా సింహ వాహిని అమ్మవారికి భక్తులు బోనాలు సమర్పిస్తారు. దీనికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఇదివరకే 20 కోట్ల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేసింది.తాజాగా బల్కంపేట్‌లో వెలిసిన ఎల్లమ్మ అమ్మవారికి బోనాలను సమర్పిస్తోన్నారు భక్తులు. ఈ తెల్లవారుజాము నుంచే ఆలయం వద్ద భక్తుల తాకిడి నెలకొంది. అమ్మవారిని దర్శించుకోవడానికి వేలాదిమంది బారులు తీరారు. ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు ముందుజాగ్రత్త చర్యలు తీసుకున్నారు. బ్యారికేడ్లను ఏర్పాటు చేశారు. పెద్ద ఎత్తున పోలీసు బలగాలను మోహరింపజేశారు.ఈ ఉదయం దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ బోనం ఎత్తారు. ఎల్లమ్మ అమ్మవారికి బోనాన్ని సమర్పించారు. సుమారు 40 నిమిషాల పాటు ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. మంత్రి కొండా సురేఖ, దేవాదాయ మంత్రిత్వ శాఖ అధికారులు, కొందరు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇందులో పాల్గొన్నారు.అధికారులు, ఆలయ సిబ్బంది ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నప్పటికీ- తోపులాట మాత్రం తప్పలేదు. అమ్మవారికి కల్యాణోత్సవాన్ని వీక్షించడానికి భక్తులు ఎగబడ్డారు. ఫలితంగా క్యూలైన్లల్లో స్వల్పంగా తోపులాట సంభవించింది. ఈ ఘటనలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కిందపడ్డారు.దీనితో వారు ఆలయం ఎదురుగా రోడ్డు డివైడర్‌పై బైఠాయించారు. అధికారుల తీరుపై ఆగ్రహావేశాలను వ్యక్తం చేశారు. ప్రొటోకాల్ పాటించట్లేదంటూ మండిపడ్డారు. అప్పటికప్పుడు పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టికి ఫోన్ చేశారు. ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఏపీలో కాంగ్రెస్ గెలుపు సాధ్యమేనా.. షర్మిల సీఎం అయ్యే అవకాశముందా?



అమరావతి : ఏపీలో ప్రస్తుతం రాజకీయాలు రసవత్తరంగా సాగుతున్నాయి. వైఎస్ రాజశేఖర్ రెడ్డి వారసుల మధ్య రాజకీయ పోరు మరింత రంజుగా మారుతోంది. వైఎస్ వారసత్వాన్ని కొనసాగించేది తామంటే తామంటూ జగన్, షర్మిల ముందుకెళున్నారు.ఈ క్రమంలో మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ సెంటర్‌లో సోమవారం నిర్వహించిన వైఎస్ఆర్ 75వ జయంతి కార్యక్రమంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. 2029లో ఏపీలో వైఎస్ షర్మిల సీఎం అవతారని జోస్యం చెప్పారు. తండ్రి ఆశయాలను మోసే వాళ్లను వారి రాజకీయ వారసులుగా గుర్తించాలని, కాంగ్రెస్‌ను ఏపీలో బలోపేతం చేయాలని కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. ఈ క్రమంలో భవిష్యత్తులో ఏపీ సీఎంగా వైఎస్ షర్మిలను చూస్తామంటూ ఆమె అభిమానులు ఆశాభావంతో ఉన్నారు. అయితే క్షేత్రస్థాయిలో అందుకు తగ్గ పరిస్థితులు ఉన్నాయా అనే అంశంపై తీవ్ర చర్చ సాగుతోంది.ఏపీ విభజనతో కాంగ్రెస్పార్టీ తీవ్రంగా నష్టపోయింది. దాంతో పాటు తనను కాంగ్రెస్ కుట్ర పూరితంగా జైలుకు పంపిందని జగన్ పలు సందర్భాల్లో పేర్కొన్నారు. దీంతో విభజన తర్వాత కాంగ్రెస్పార్టీ నాయకులంతా ఎక్కువ మంది వైసీపీలో చేరారు. 2014లో జగన్ ప్రతిపక్షానికే పరిమితమైనా, 2019లో ఆయన అధికారంలోకి రావడానికి ఒకప్పటి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలే కారణం. విభజన తర్వాత ఏపీలో కాంగ్రెస్ చుక్కాని లేని నావలా తయారైంది. నోటా కంటే తక్కువ ఓట్లతో పార్టీ పరిస్థితి దిగజారుతూ వస్తోంది. ఈ తరుణంలో వైఎస్ షర్మిలను కాంగ్రెస్ అధిష్టానం రంగంలోకి దించింది. ఏపీలో కోల్పోయిన ఓటు బ్యాంకును తిరిగి పొందాలని భావిస్తోంది.ప్రస్తుతం జగన్ ఘోర ఓటమి పాలవడం, భవిష్యత్తులో కాంగ్రెస్ వైపు ఓటర్లు వస్తారనే ఆశతో షర్మిలను బరిలోకి దించింది. కడప ఎంపీ ఎన్నికల్లో గట్టి పోటీ ఇచ్చినా షర్మిల ఓటమి పాలయ్యారు. అయినప్పటికీ పార్టీ బలోపేతమే లక్ష్యంగా ఆమెపై కాంగ్రెస్ అధిష్టానం చాలా ఆశలు పెట్టుకుంది. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంలోనూ, రేవంత్ సీఎం అవడంలోనూ వెనుక ఎంతో కష్టం ఉంది. కార్యకర్తల్లో నైరాశ్యాన్ని పక్కకు తోలి, వారిని ఉత్సాహం ఉరకలెత్తేలా చేయడంలో రేవంత్ సక్సెస్ అయ్యారు. అప్పటి అధికార పక్షం బీఆర్ఎస్‌పై పదునైన విమర్శలతో విరుచుకుపడ్డారు. జైలుకు వెళ్లడానికి కూడా ఆయన వెనుకాడలేదు. అయితే ఏపీలో అలాంటి పరిస్థితులు లేవు. కాంగ్రెస్‌ను ప్రజలు దాదాపు మర్చిపోయిన పరిస్థితి ఏర్పడింది. ఇలాంటి పరిస్థితుల్లో పార్టీని షర్మిల ఏ మేరకు బలోపేతం చేస్తారోననే వ్యాఖ్యలు సర్వత్రా వినిపిస్తున్నాయి.

# బీఆర్ఎస్ పేరులో మార్పు.. కేసీఆర్ నిర్ణయం వెనుక షాకింగ్ రీజన్.?


హైదరాబాద్ : కేసీఆర్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని రెండుసార్లు ఏకధాటిగా పాలించారు. ఆయన హయాంలో దేశం గర్వించదగ్గ ఎన్నో పథకాలు తీసుకొచ్చారు. ముఖ్యంగా రైతుల కోసం ఎన్నో సంస్కరణలు చేసి అద్భుతమైన ఫలితాలు పొందారు.అలాంటి కేసీఆర్ పాలనపరంగా అద్భుతంగా చేసినా కానీ ఆ ఒక్క విషయంలో మాత్రం చాలా మైనస్ అయ్యారు. ఆయన పాలన నేనే రాజు నేనే మంత్రి అనే విధంగా ఉంటుంది. రాజ్యాంగబద్ధంగా ఏనాడూ పాలన చేయరు. దొరల పాలన ఏ విధంగా ఉండేదో, ఆ విధంగానే పాలన చేసేవారు. కానీ అలాంటి పాలన ప్రస్తుత కాలంలో చాలా కష్టం. చిన్న విషయాన్ని గట్టిగా ప్రశ్నిస్తున్నారు. ముఖ్యమంత్రి అయిన భయపడడం లేదు డైరెక్ట్ గా క్వశ్చన్ చేస్తున్నారు. అలాంటి ఈ సమాజంలో కేసీఆర్ ఇలాంటి పాలన చేయడం కొంతమందిని బాధించింది.దీంతో మూడవసారి తీసి నేలకేసి కొట్టారు. ఇదే తరుణంలో కేసీఆర్ రెండవసారి గెలిచిన తర్వాత విపరీతమైన ఆశ పుట్టింది. కూట్లో రాయి తీయని వాడు, ఏట్లో రాయితీసినట్టు రాష్ట్ర రాజకీయాల్లో సరైన పాలన చేయని వ్యక్తి దేశ రాజకీయాలు చేస్తానని ఎడ్ల బండి కట్టుకొని బయలుదేరాడు. చివరికి పార్టీ పేరు కూడా బీఆర్ఎస్ అని మార్చాడు. ఇదే కేసీఆర్ కు ముప్పుగా మారింది. ఎప్పుడైతే పార్టీ పేరు మార్చారో అప్పటి నుంచే పతనం మొదలైంది అని చెప్పవచ్చు. ఆ టైంలోనే దేశ రాజకీయాలపై కేసీఆర్ దృష్టి పెట్టడంతో రాష్ట్ర రాజకీయాల్లో రేవంత్ రెడ్డికాంగ్రెస్ పార్టీని మరింత విస్తరించగలిగాడు. కేసీఆర్ చేస్తున్న తప్పులను బయటపెట్టి సరికొత్త శక్తిగా ఎదగగలిగాడు. చివరికి కేసీఆర్ ను దెబ్బ కొట్టి తాను అధికారంలోకి వచ్చాడు.అంతేకాదు కేవలం 39 సీట్లకు పరిమితమైనటువంటి బీఆర్ఎస్ పార్టీ నుంచి వీలైనంతవరకు నేతలందరినీ కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటున్నాడు. దీంతో కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్, తర్జన, భర్జన అవుతున్నారు. ఎలాగైనా అందరిని ఆపాలని అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. అలాంటి హరీష్ రావు తాజాగా ఒక సమావేశంలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. మేము కాంగ్రెస్ ఇతర పార్టీల నుంచి వచ్చిన ఎమ్మెల్యేలను చేర్చుకొని నష్టపోయాం. ఇందులో ఉన్న 12 మందిలో కేవలం ఇద్దరే గెలిచారు. ఇదే తరుణంలో టిఆర్ఎస్ పార్టీని బీఆర్ఎస్ గా మారుస్తారా అనే ప్రశ్నకు, పేరు మార్చడం అనేది కేసీఆర్ ఇష్టం అని అన్నారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ మాకు ప్రజలకు చాలా గ్యాప్ వచ్చిందని, మా వైఖరిలో మేము మార్పు తెచ్చుకోవాల్సిన అవసరం కూడా ఉందని స్పష్టం చేశారు.

# కేసీఆర్ అదిరిపోయే ప్లాన్..కడిగిన ముత్యంలా బయటకు రానున్న కవిత?



హైదరాబాద్ : తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కూతురు కల్వకుంట్ల కవిత ప్రస్తుతం ఢిల్లీలోని తీహార్ జైల్లో జైలు జీవితాన్ని గడుపుతున్నారు. దేశ రాజధాని ఢిల్లీ లో జరిగిన లిక్కర్ స్కామ్ లో భాగంగా కల్వకుంట్ల కవిత అనేక ఆరోపణలు ఎదుర్కొని జైలు పాలు అయ్యారు.మార్చి 15వ తేదీన %వ౦% అధికారులు కల్వకుంట్ల కవితను అరెస్టు చేశారు. హైదరాబాదులోని ఆమె నివాసంలో అరెస్టు.. చేసి ఢిల్లీకి తీసుకువెళ్లారు.దీంతో కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు... ఎదురు దెబ్బ తగిలినట్లు అయింది. అప్పటికి అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన బాధలో ఉన్న కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు... కూతురి విషయంలో కూడా ఎదురు దెబ్బ తగిలింది. దాదాపు 115 రోజులుగా... ఢిల్లీలో ఉన్న తీహార్ జైల్లో జైలు జీవితం అనుభవిస్తున్నారు కల్వకుంట్ల కవిత. తిహార్ జైల్లో ఉన్న... కల్వకుంట్ల కవితను సిబిఐ కేసులు కూడా వేధిస్తున్నాయి.ఇక ఈ 115 రోజులుగా... బెయిల్ కోసం కల్వకుంట్ల కవిత చేయని ప్రయత్నం లేదు. అయితే ఎక్కడా కూడా బెయిల్ రాలేదు. ఇలాంటి నేపథ్యంలో కల్వకుంట్ల కవిత కోసం గులాబీ పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. డిఫాల్ట్ బెయిల్ కోసం... గులాబీ పార్టీ ప్రయత్నాలు చేస్తూ అందట. ఈ బెయిల్ ప్రకారం కవితకు కచ్చితంగా బెయిల్ వస్తుందని ఆమె న్యాయవాదులు కూడా చెబుతున్నారు. ఒక నిందతుడి నేరాన్ని బట్టి కస్టడీ.. గడువు అప్పుడప్పుడు గరిష్టంగా ఉంటుంది. ఆ కస్టడీ ముగిసిన కూడా బెయిల్ రాకపోతే మనం డిఫాల్ట్ బెయిల్.. కోసం కోర్టును ఆశ్రయించవచ్చు.పదేపదే కోర్టును ఆశ్రయించిన బెయిల్ రాకపోతే... ఈ డిఫాల్ట్ బెయిల్ ద్వారా... నిందితుడు బయటపడవచ్చు. ఇప్పుడు కవిత విషయంలో కూడా డిఫాల్ట్ బెయిల్ కోసం.. గులాబీ నేతలు ప్రయత్నాలు చేస్తున్నారట. అందులో భాగంగానే మాజీ మంత్రి కేటీఆర్ అలాగే హరీష్ రావు... తాజాగా ఢిల్లీకి వెళ్లారు. మన వారం రోజుల్లోపు కవిత బయటికి వచ్చే ఛాన్స్ ఉందట. మరి గులాబీ నేతల ప్రయత్నాలు ఏ మేరకు సక్సెస్ అవుతాయో చూడాలి.

# గొప్ప విజనరీతో పవన్.. ఆంధ్ర ప్రదేశ్ రాత మార్చే కీలక నిర్ణయం



అమరావతి : డిప్యూటీ సీఎం పవన్ కు పర్యావరణ పరిరక్షణ అంటే చాలా ఇష్టం. అందుకే జనసేన సిద్ధాంతాల్లో పర్యావరణ పరిరక్షణకు సైతం పెద్దపీట వేశారు. కూటమి ప్రభుత్వంలో తనకు ఇష్టమైన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ శాఖలతో పాటు పర్యావరణ శాఖను దక్కించుకున్నారు.గ్రామాల్లో స్వచ్ఛత దిశగా అడుగులు వేయాలని.. పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు చేపట్టాలని యంత్రాంగానికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు పవన్. ఆరు నెలల్లో గ్రామాల రూపురేఖలు మారాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ నేపథ్యంలో మరో సాహస నిర్ణయాన్ని తీసుకున్నారు. మరి కొద్ది రోజుల్లో వినాయక చవితి వేడుకలు జరగనున్న సంగతి తెలిసిందే. వాటిని పర్యావరణహితంగా చేసుకోవాలని పవన్ పిలుపునివ్వడం విశేషం.తెలుగు ప్రజలు వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఈ నేపథ్యంలో ఆరోజు మట్టి వినాయకుడిని పూజించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని పవన్ ఆదేశించారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురంలో మట్టి వినాయకుడి విగ్రహాన్ని పూజించేలా ఏర్పాట్లు చేయాలని పవన్ సూచించడం విశేషం. దేవాలయాల్లో ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేధించాలని కూడా ఆదేశించారు. సాధారణంగా దేవాలయాల్లో ప్రసాదాన్ని బటర్ పేపర్ తో చేసిన కవర్లలో అందిస్తారు. అయితే వాటితో అందించకుండా.. తాటాకు బుట్టలు, ఆకుల దొన్నెలు వాడాలని పవన్ సూచించారు. ఈ తరహా ప్రయోగాన్ని పిఠాపురం ఆలయాల నుంచే ప్రారంభించాలని కూడా సూచించారు. తన సొంత నియోజకవర్గంలో మార్పు చేసి చూపితే.. రాష్ట్రమంతా మార్పు తీసుకురావచ్చు అన్న భావనతో పవన్ దీనికి శ్రీకారం చుట్టినట్లు తెలుస్తోంది.వినాయక చవితి నాడు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వినియోగంతో పర్యావరణానికి తీవ్ర విఘాతం కలుగుతూ వస్తోంది. ఆ విగ్రహాల నిమజ్జనంతో జలాలు సైతం కలుషితం అవుతున్నాయి. ప్రజారోగ్యానికి తీవ్ర భంగం వాటిల్లుతూ వస్తోంది. అందుకే మట్టి విగ్రహాలను వినియోగించాలని స్వచ్ఛంద సంస్థలు ప్రజలకు అవగాహన కల్పిస్తూ వచ్చాయి. అయినా సరే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు చలామణి అవుతూ వచ్చాయి. ఎక్కువమంది ఆవిగ్రహాలనే వినియోగించారు. ఇటువంటి పరిస్థితుల్లో పవన్ ప్రత్యేకంగా యంత్రాంగానికి ఆదేశాలు ఇవ్వడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఏది ఏమైనా పవన్ తీసుకుంటున్న నిర్ణయాలు పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేసేలా ఉన్నాయి.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

# కరెంటు షాక్‌తో దంపతులు మృతి.. ముగ్గురు విద్యుత్ అధికారుల సస్పెండ్

విజయనగరం : జిల్లాలో కరెంటు షాక్‌తో దంపతులు మరణించిన ఘటనను ఏపీ ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. దీనిపై వేగంగా విచారణ జరిపిన ప్రభుత్వం విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదం జరిగిందని నిర్ధారించింది. దీంతో బాధ్యులైన ముగ్గురు విద్యుత్ అధికారులను సస్పెండ్ చేసింది. వివరాల్లోకి వెళ్తే.. మెంటాడ గ్రామానికి చెందిన కోరాడ ఈశ్వరరావు శుక్రవారం ఉదయం తమ పొలానికి నీటిని మళ్లించేందుకు వెళ్లాడు. అయితే అక్కడ విద్యుత్ స్తంభాలు విరిగి విద్యుత్ వైర్లు పొలం కింద పడిపోయి ఉన్నాయి. వాటిని గమనించకుండా ఈశ్వరరావు నీటిని మళ్లించేందుకు వెళ్లగా కరెంట్ షాక్ తగిలింది. దీంతో అక్కడికక్కడే కిందపడి మరణించాడు. పొద్దున ఎప్పుడో పొలానికి వెళ్లిన భర్త ఇంటికి రాకపోవడంతో కంగారుపడిన ఆదిలక్ష్మి పొలానికి వెళ్లింది. అక్కడ విగతజీవిగా పడివున్న భర్తను లేపేందుకు వెళ్లి.. ఆమె కూడా విద్యుదాఘాతానికి గురై మరణించింది. అయితే ఈ ఘటనపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత నెల 14వ తేదీనే విద్యుత్ స్తంభాలు విరిగి విద్యుత్ వైర్లు పొలంలో పడిపోయాయని.. దీనిపై స్థానిక లైన్‌మెన్‌కు చెప్పినా పట్టించుకోలేదని మెంటాడ గ్రామస్తులు మండిపడ్డారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లే దంపతులు ప్రాణాలు కోల్పోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేసేదాకా మృతదేహాలను తరలించేదే లేదంటూ మృతుల బంధువులు ధర్నాకు దిగారు. దీంతో పోలీసులు కలుగజేసుకుని వారికి సర్ది చెప్పారు. కాగా, విద్యుత్ షాక్‌తో దంపతులు మృతి చెందిన ఘటనపై మంత్రి గొట్టిపాటి రవికుమార్ తీవ్రంగా స్పందించారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకుంటుందని హామీ ఇచ్చిన ఆయన.. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఈ క్రమంలోనే విచారణ జరిపిన ఉన్నతాధికారులు.. విద్యుత్ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదం జరిగిందని నిర్ధారించారు. దీనికి బాధ్యులైన ముగ్గురు విద్యుత్ సిబ్బందిని సస్పెండ్ చేశారు.

# ముందు డ్రైవరే టార్గెట్.. ఉగ్ర వ్యూహం..!

న్యూఢిల్లీ : ముందుగా రెక్కీలు.. అత్యాధునిక ఆయుధాలు.. స్థానికుల సాయం.. తొలుత వారే టార్గెట్.. ఇలా ఒకే రకమైన శైలిలో ఇప్పటికే జమ్మూకశ్మీర్‌లో రెండు భారీ ఉగ్రదాడులు చోటుచేసుకోవడం ఆందోళనకరంగా మారింది. కఠువా జిల్లాలో సోమవారం జరిగిన దాడి గతంలో రియాసీలో బస్సుపై జరిగిన ఉగ్ర ఘటనకు పోలికలున్నాయి. ఈసారి కూడా ముష్కరులు పక్కా ప్లానింగ్‌తో సైనిక వాహనాన్ని లక్ష్యంగా చేసుకొన్నట్లు కనిపిస్తోంది.



**వాహనాలు స్లో అయ్యే చోటే మాటువేసి..**

మాచేడీ- కింద్లీ- మల్హార్ రోడ్డులో బడ్‌నోటా అనే గ్రామం వద్ద రోడ్డు బాగోలేదు. ఏ వాహనమైనా ఇక్కడ గంటకు 15 కిలోమీటర్ల వేగాన్ని మించకుండా వెళ్లాల్సిందే. ఉగ్రవాదులు ముందుగా నిర్వహించిన రెక్కీ ప్రకారం దాడికి ఈ ప్రాంతం అనువుగా ఉంటుందని గుర్తించి మాటువేశారు. ఇద్దరు లేదా ముగ్గురు పాక్ ఉగ్రవాదులకు.. ఒకరు లేదా ఇద్దరు స్థానిక గైడ్లు సాయం చేసినట్లు భద్రతా వర్గాలు చెబుతున్నాయి. ఈ ప్రాంతంపై పక్కాగా గురిపెట్టేలా ముష్కరులను సమీపంలోని ఓ కొండపైకి తీసుకెళ్లారు. వాహనం తమ టార్గెట్‌లోకి రాగానే దాడి మొదలుపెట్టారు.

**తొలుత టార్గెట్ డ్రైవరే..**

రోడ్డు సరిగ్గా లేనిచోట వాహనాన్ని అడ్డుకొని కాల్పులు జరపాలన్నది ఉగ్ర వ్యూహంలా కనిపిస్తోంది. ఈ క్రమంలోనే వారు తొలుత గ్రనేడ్ విసిరారు. ఆ తర్వాత తక్షణమే డ్రైవర్‌ను లక్ష్యంగా చేసుకొని కాల్పులు జరిపారు. అనంతరం నిలిచిపోయిన వాహనంపై విచక్షణారహితంగా రెండువైపుల నుంచి కాల్పులు జరిపారు. స్థానిక గైడ్ సాయంతో ఉగ్రవాదులు తమ స్థావరాలకు పారిపోయినట్లు భావిస్తున్నారు. ముష్కరులు రెక్కీ నిర్వహించడానికి, వారికి ఆహారం సమకూర్చడానికి ఆ గైడ్లే సాయం చేశారు. గతంలోనూ ఉగ్ర మూకలు ఇలా వాహన చోదకుడినే తొలుత టార్గెట్ చేసుకొన్నాయి. కఠువా ప్రాంతంలోకి రెండు నెలల క్రితమే పెద్దసంఖ్యలో విదేశీ ఉగ్రవాదులు చొరబడినట్లు భద్రతా దళాలకు ఇన్‌పుట్స్ ఉన్నాయి. జూన్ 11-12 తేదీల్లో ఇక్కడ జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు ఉగ్రవాదులను మట్టుబెట్టారు. నెల చివర్లో కూడా కోట్ పన్నూ వద్ద ఇద్దరు సాయుధులు సంచరిస్తున్నట్లు వార్తలొచ్చాయి. కఠువాకు ఒకవైపు పాక్‌తో సరిహద్దు ఉంది. 1990-2000 మధ్య ఉగ్రవాదం తీవ్రస్థాయిలో ఉన్నప్పుడు మాచేడీలో సైనిక స్థావరం ఏర్పాటుచేశారు. గత నెల రియాసీలో బస్సుపై దాడి సమయంలో ఉగ్రవాదులు స్థానిక గైడు సాయం తీసుకొన్నట్లు దర్యాప్తు బృందాలు గుర్తించాయి. ఈసారీ అదేవిధంగా దాడి జరిగింది. దీనికితోడు అమెరికా తయారీ ఎం4 కార్బైన్‌ను ఈ దాడిలో వినియోగించారు.

**భద్రతా దళాలకు సవాలుగా 'నాటో ఆయుధం'..**

అమెరికా తయారీ ఎం4 కార్బైన్‌ను ఇటీవలకాలంలో ఉగ్రవాదులు ఎక్కువగా వినియోగిస్తున్నారు. నాటో దళాలు వాడే ఎం16ఏ2కు ఇది తేలికపాటి రకం. 2.5 కేజీల బరువు ఉంటుంది. పొట్టి బ్యారెల్‌తో వేగంగా కదలడానికి అనువైంది. 2021 అఫ్గానిస్థాన్ నుంచి అమెరికా దళాలు బిలియన్ల డాలర్ల విలువైన ఆయుధాలు వదిలి వెళ్లిపోయాయి. వీటిని పాక్‌లోని ఉగ్రసంస్థలైన లష్కరే, జైషేలు తాలిబన్ల నుంచి కొనుగోలు చేస్తున్నాయి. అవి గత కొంతకాలంగా పాక్ మీదుగా కశ్మీర్‌లోకి మెల్లగా చేరుతున్నాయి. గతంలో బారాముల్లాలోని 19వ ఇన్‌ఫాంట్రీ డివిజన్ జీవోసీ అజేయ్ చాంద్‌పురియా కూడా ఓ వార్త సంస్థ వద్ద ఈ విషయాన్ని వెల్లడించారు. ప్రస్తుతం ఆయన వజ్ర కోర్ బాధ్యతలు చూస్తున్నారు. గతంలో పూంఛ్‌లో సైనిక వాహనంపై జరిగిన దాడిలో కూడా ఎం4ను వినియోగించారు. రియాసీలో ప్రయాణికుల బస్సుపై కూడా ఈ రకం తుపాకీతోనే కాల్పులు జరిపారు. దీనికితోడు సాయుధ కవచాలను ఛేదించే ప్రత్యేకమైన తూటాలను కూడా ఉగ్రవాదులు వాడుతున్నారు.

**రాజ్‌నాథ్ సింగ్ సంతాపం..**


కఠువాలో జరిగిన ఉగ్రదాడిలో ఐదుగురు సైనికుల మృతిపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సంతాపం తెలిపారు. ఈమేరకు ఆయన ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. మృతుల కుటుంబాలకు ఆయన సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కష్ట సమయంలో వారికి దేశం మొత్తం అండగా నిలబడుతుందన్నారు. ఉగ్రవాదాన్ని నిరోధించేందుకు ఆపరేషన్లు కొనసాగుతాయని పేర్కొన్నారు. క్షతగాత్రులు వేగంగా కోలుకోవాలని ప్రార్థించారు.

# రైళ్లలో వెళ్తున్న మారుతి కార్లు.. బోలెడంతా డబ్బు ఆదా.. సరికొత్త రికార్డు నమోదు!



అమరావతి : ప్రపంచవ్యాప్తంగా కార్ల వినియోగం పెరుగుతోంది. అందులో భాగంగా కంపెనీలు ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుతున్నాయి. కార్లను బుక్ చేసుకున్న తర్వాత వేగంగా డెలివరీలు చేసేందుకు సకాలంలో కస్టమర్లకు అందించేందుకు డీలర్లు ప్రయత్నిస్తున్నారు. అందుకు అనుగుణంగా కంపెనీలు సైతం దేశవ్యాప్తంగా డీలర్లకు తమ వాహనాలను రవాణా చేయడానికి ఆటోమొబైల్ సంస్థలు ప్రయత్నిస్తున్నాయి. గతంలో వీటిని చేరవేర్చేందుకు ఎక్కువగా ట్రక్కులను ఉపయోగించేవారు. అయితే ఇప్పుడు పెరిగిన డిమాండ్ ఆధారంగా కానీ ఈ పరిస్థితి పూర్తిగా మారిపోయింది. అనేక ప్రముఖ వాహన తయారీ సంస్థలు తమ ఉత్పత్తులను డీలర్‌షిప్‌ల వద్దకు చేర్చడానికి రైళ్లను ఉపయోగించడం ప్రారంభించాయి. ఇందుకోసం భారతీయ రైల్వే ప్రత్యేక రాయితీలు సైతం అందిస్తోంది. దీంతో రైల్వే సంస్థ ఇప్పుడు ఆటోమొబైల్ తయారీ సంస్థలకు ప్రధాన రవాణాగా మారింది. ఆటోమొబైల్ తయారీదారులు వాహనాలు (ట్రక్కులకు) బదులు రైల్వేలను ఉపయోగించడం ద్వారా అనేక ప్రయోజనం పొందుతున్నారు. ముఖ్యంగా ట్రక్కులలో వాహనాలను పంపేటప్పుడు రిస్క్ ఎక్కువగా ఉంటుంది. పైగా ఖర్చు కూడా చాలా ఎక్కువే. అయితే రైల్వేలలో పంపిస్తే రిస్క్ చాలా తక్కువగా ఉంటుంది. అదేవిధంగా ఖర్చు కూడా చాలా తక్కువ. అందుకే మారుతి సుజుకి భారతీయ రైల్వేలను ఉపయోగించి డీలర్‌షిప్‌కి చేర్చడాన్ని విస్తరించింది. మారుతి సుజుకి ఇప్పటివరకు భారతీయ రైల్వేను ఉపయోగించి దేశవ్యాప్తంగా 2 మిలియన్లకు (20 లక్షలకు) పైగా వాహనాలను పంపింది. 2014-15లో రైళ్ల ద్వారా 65,700 యూనిట్లను పంపిన ఈ సంస్థ ఇప్పుడు లక్షలాది వాహనాలను ట్రాన్స్‌ఫోర్ట్ చేస్తుంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలోనే కంపెనీ 4,47,750 యూనిట్ల వాహనాలను మారుతి సుజుకి డీలర్లకు పంపించింది. దేశంలో ఇప్పటి వరకు కీలకమైన 20కి పైగా కేంద్రాలకు అక్కడి నుంచి 450కి పైగా ఇతర ముఖ్య నగరాలకు కార్లను తరలిస్తున్నారు. ఫ్యాక్టరీలోకి రైళ్లను తీసుకురావడం ద్వారా వాహనాలను ఎగుమతి చేసిన దేశంలోని మొదటి కంపెనీగా మారుతి సుజుకి నిలిచింది. మారుతి సుజుకి సంస్థ ఇప్పటివరకు 2 మిలియన్ల వాహనాలను రైళ్ల ద్వారా పంపించినట్లు వెల్లడించింది. అంతేకాక, రైలు సేవను ఉపయోగించడం ద్వారా కంపెనీ చాలా ఇంధనాన్ని ఆదా చేసినట్లు వెల్లడించింది. రైల్వే సర్వీస్‌ల ద్వారా నేరుగా డీలర్‌షిప్‌లకు చేర్చుతుండటంతో ఇదే విధానాన్ని మారుతి పాటిస్తుంది. ఇప్పటి వరకు 270 మిలియన్ లీటర్ల ఇంధనాన్ని మారుతి సుజుకి ఆదా చేసింది. అంతే కాదు ఇంధనాన్ని ఆదా చేయడం ద్వారా కంపెనీ వాయు కాలుష్యాన్ని కూడా తగ్గించింది.ుమారు 10,000 మెట్రిక్ టన్నుల కర్బన ఉద్గారాలను నివారించినట్లు మారుతి పేర్కొంది. మారుతి సుజుకి త్వరలో రైలు రవాణా వ్యవస్థను తదుపరి స్థాయిలో తరలించాలని యోచిస్తోంది. అంటే 2 మిలియన్ల నుంచి 4 మిలియన్లకు పెంచేందుకు ప్రయత్నిస్తోంది. పూర్తిగా ఇదే రవాణా విధానాన్ని ఎన్నుకోవాలని భావిస్తోంది. 2030-31 ఆర్థిక సంవత్సరం నాటికి ఈ లక్ష్యాన్ని చేరుకోవాలని యోచిస్తోంది. ఈ లక్ష్యాన్ని సాధించాలనే లక్ష్యంతో కంపెనీ ఇటీవల ప్రణాళికలో రైల్వే సైడింగ్‌ని (ప్లాంట్ వద్దకే) అభివృద్ధి చేసింది. గుజరాత్ ప్లాంటులోనే ఈ సదుపాయాన్ని ఏర్పాటు చేసింది. ఈ కేంద్రాన్ని ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా ప్రారంభించారు. ఈ సదుపాయంతో మారుతి సుజుకి సంవత్సరానికి 3 లక్షల వాహనాలను పంపగలదు. నేరుగా ప్లాంట్ నుంచి ఇతర దేశాలకు సరఫరా చేయనున్నారు. ప్రస్తుతం భారత్‌లో వాయు కాలుష్యం విపరీతంగా ఉంది. ఈ నేపథ్యంలోనే మారుతి సుజుకి వాయు కాలుష్యాన్ని తగ్గించడానికి రైళ్లను ఉపయోగించి ఎక్కువ కార్లను ఎగుమతి చేయడం ప్రారంభించింది. ఫలితంగా కంపెనీ లాభాలు, వాయుకాలుష్యం గణనీయంగా తగ్గించేందుకు ప్రయత్నిస్తుంది. అంతే కాదు వాహనాలను చాలా సురక్షితంగా డీలర్ల వద్దకు పంపిస్తున్నారు. కార్లను సురక్షితంగా తరలించేందుకు రైల్వే సంస్థ బోగీలను కూడా ప్రత్యేకంగా సిద్ధం చేసింది.

# లోకేష్ రెడ్‌బుక్... వైసీపీకి ఎంత డేంజర్ అంటే..?



అమరావతి :ఏపీలో ఎన్నికల ప్రచారం మొదలైన నాటి నుంచి ఎన్నికల ఫలితాలు రావడం.. కూటమి ప్రభుత్వం ఏర్పాటు కావడం.. చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం... ఇలా నేటి వరకు కూడా ఏపీ లో బాగా హైలెట్ అయ్యింది ఏంటంటే రెడ్ బుక్. ఈ రెడ్ బుక్ ఈ ఎన్నికల మొత్తం మీద హాట్ టాపిక్ గా నిలిచింది. లోకేశ్రెడ్ బుక్ అంటున్నాడు.. ఏదేదో చెపుతున్నాడు.. ఏదేదో రాసుకుంటూ పోతున్నాడు.. హా ఇది వేస్ట్ అని వైసీపీ వాళ్లు గత యేడాది కాలంగా దీనిని చాలా లైట్ తీసుకుంటూ వచ్చారు. ఇప్పుడు ప్రభుత్వం మారిపోయింది.. కూటమి అధికారంలోకి వచ్చింది. లోకేశ్రెడ్ బుక్‌లో ఒక్కో పేజ్ ఓపెన్ చేయడం మొదలు పెట్టారు. పేర్లు బయటకు వస్తున్నాయి.. ఐదేళ్లు అరాచకంగా పాలన చేసిన వారి గురించి పోలీసులు ఆరాలు తీస్తున్నారు. రెడ్ బుక్.. అదో చిత్తు బుక్కు అంటూ అప్పుడు అవహేళన చేసిన వైసీపీ నాయకులు ఇప్పుడు అదే రెడ్ బుక్ గురించి కంగారు పడుతున్నారు.. భయ పడుతున్నారు కూడా..!ఆ పార్టీ అధినేత.. మాజీ ముఖ్యమంత్రి జగన్ తో మొదలు కుని.. ఆ పార్టీ నాయకులందరికీ ఇప్పుడు రెడ్ బుక్ టెన్షన్ అయితే మామూలుగా లేదు. గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో జరిగిన అరాచకాల న్నింటి పైనా కూటమి ప్రభుత్వం లెక్కలు తేల్చే పని మొదలు అవుతోంది. రెడ్ బుక్ ఎఫెక్ట్ లో భాగంగా మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి మొదటి బోణి కొట్టారు. ఆ తరువాత లిస్ట్ లో మరిన్ని వైసీపీ పెద్ద తలకాయలు ఉన్నాయని సోషల్ మీడియాలో గట్టిగా ప్రచారం జరుగుతుంది. కోడుమూరు మాజీ ఎమ్మెల్యే పై కేసు నమోదవ్వడం అరెస్టు అవ్వడం.. అలాగే చంద్రబాబు ఇంటి మీద దాడి చేసిన కేసులో జోగి రమేష్ మీద, టీడీపీ కేంద్ర కార్యాలయం దాడి కేసులో దేవినేని అవినాష్, లేళ్ళ అప్పిరెడ్డి పేర్లు బయటకు రావడం.. ఇక కాకినాడలో వైసీపీ మాజీఎమ్మెల్యే ద్వారంపూడి పై కేసు నమోదు ... అలాగే ఎర్ర చందనం అక్రమ రవాణా వెనుక ఉన్న వైసీపీ ముఖ్య నాయకులకు ఉచ్చు బిగిస్తుండడంతో వైసీపీ నేతల టెన్షన్ మామూలుగా లేదు.


# అప్పుడు జగన్.. ఇప్పుడు చంద్రబాబు.. ఏమి మారలేదా..?



అమరావతి : వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి కి సపోర్టివ్ గా ఉన్న తన సొంత ఛానల్ సాక్షిలో ఒక కథనం రాసుకొచ్చింది. ఏదైతే ఇసకకు సంబంధించి టిడిపి ప్రభుత్వం వస్తే అంతా ఉచితం అంటూ చెప్పగా..ఇప్పుడు ఒక రేటును ఫిక్స్ చేయలేదని.. తేడా చేసేసారని రాశారు. ఇదంతా బాగానే ఉన్నా.. జగన్ ఎందుకు చేయలేదని ప్రశ్న ఇక్కడ మొదలవుతోంది. ఒక రేటును ఫిక్స్ చేశారు.. ముఖ్యంగా వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి చెప్పిన రేటుకి ఎవరికైనా ఇసుక వచ్చిందా.. జగన్ ఇచ్చినటువంటి జీవో ప్రకారం ఎంతైతే ట్రాన్స్పోర్ట్ ఛార్జింగ్ ఖర్చు పెట్టారు.. ఆ ప్రకారం అన్న ఇసుక వచ్చిందా. ఆరుల్ ప్రకారం అయితే ఒక లారీ ఇసుక కచ్చితంగా 17వేల రూపాయలకే రావాలి.. కానీ 45 వేల రూపాయల వరకు వెళ్ళింది. ఒక ట్రాక్టర్ ఇసుక 3000 రూపాయలకు 4000 రూపాయలకు రావాలి.. కానీ పదివేల రూపాయల వరకు వెళ్లిందట. జగన్ ఇసుక విధానంలో కచ్చితంగా ఫెయిల్యూర్ గా మిగిలారు.. రాష్ట్రానికి ఆదాయం సంపాదించడంలో మాత్రం సక్సెస్ అయ్యారు. కానీ జనాలకు తక్కువ రేటుకు అందించ కలిగి ఉంటే సక్సెస్ అయ్యే వారు. టన్నుకు ఎంత అయితే తను చెప్పారో.. నిజంగా జనానికి వెళ్లి ఉంటే హ్యాపీగా ఉండేవారు. అది చేయలేకపోయారు.. అప్పుడైనా ఇప్పుడైనా సరే దళారినే దోచుకుంటారు. ఆ దోచుకునే దళారే రాజకీయ నాయకుడు అంటూ పలువురు విశ్లేషకులు తెలియజేస్తున్నారు. అది తెలిసి కూడా పరిష్కరించకపోవడం అది దురదృష్టకరమని చెప్పవచ్చు. ఇటీవల టిడిపి అధినేత చంద్రబాబు సైతం ఇసుకవ్ ఉచితమని తెలియజేసినప్పటికీ.. టన్ను పైన ఇంత మొత్తం డబ్బులు అన్నట్లుగా వినిపిస్తున్నాయి. ఇంకా అధికారికంగా ధరల విషయం మాత్రం ప్రకటించలేదు. మరి ఏ మేరకు ధరలు ఉంటాయని విషయం పైన ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. జగన్ చేసిన తప్పు అయితే చంద్రబాబు చేయరు కదా అంటూ పలువురు టిడిపి కార్యకర్తలు కూడా ఆలోచిస్తున్నారు.

# టీడీపీ-జనసేన బంధానికి పదేళ్లు : పళ్ళ శ్రీనివాస్

అమరావతి : ప్రస్తుతం ఆంధ్ర రాష్ట్రంలో అటు తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల ఎన్డీఏ కూటమి అధికారంలో ఉంది అన్న విషయం తెలిసిందే. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో అఖండ మెజారిటీతో విజయం సాధించిన కూటమి. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఈ క్రమంలోనే టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు అని చెప్పాలి. ఇకపోతే ఇటీవల ఏపీటీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు బాధ్యతలను చంద్రబాబు కొత్త వ్యక్తికి అప్పగించారు అన్న విషయం తెలిసిందే. టిడిపిలో కీలక నేతగా కొనసాగుతున్న పల్లా శ్రీనివాసరావుకి ఇక ఈ బాధ్యతలు దక్కాయి. అయితే ఈ బాధ్యతలను చేపట్టిన తర్వాత డిప్యూటీ సీఎం పిఠాపురం ఎమ్మెల్యేజనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు అటు టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆయనను కలిసేందుకు వెళ్లారు. ఈ క్రమంలోనే టిడిపిజనసేన పార్టీల బంధం గురించి ఆయన చేసిన కామెంట్స్ వైరల్ గా మారిపోయాయి. ఏకంగా టిడిపిజనసేన పార్టీల మధ్య బంధానికి దశాబ్ద కాలం గడిచింది అంటూ పల్లా శ్రీనివాసరావు అన్నారు. అయితే జనసేనతెలుగుదేశం పార్టీ శ్రేణుల మధ్య సమన్వయం ద్వారా రాష్ట్రానికి ఎంతో ప్రయోజనం కలిగేలా వ్యవహరించాలి అంటూ ఇరు పార్టీల నేర్తుల నిర్ణయించారు అంటూ చెప్పుకొచ్చారు. ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగానే పార్టీ శ్రేణుల్లో ఎక్కడ పొరపొచ్చాలు లేకుండా నేతలు



వ్యవహరించాలని ఇరువురు నేతలు నిర్ణయించినట్లు తెలుస్తోంది. రాక్షస పాలన అంతమందించాలని కూటమికి ఇచ్చిన ఆదరణను మరింత పెంపొందించుకొని. నిలబెట్టుకునేలా క్షేత్రస్థాయిలో వ్యవహరించుకోవాలని ఇద్దరి మధ్య చర్చ జరిగిందట. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లక్ష్యం వల్లే మోడీ ఆశీస్సులతో ఏర్పాటైన కూటమికి ప్రజలు బ్రహ్మరథం పట్టారని పళ్ళ శ్రీనివాస్ అన్నారు. జనసైనికులు క్షేత్రస్థాయిలో చూపించిన ఉత్సాహం తెలుగుదేశం పార్టీ శ్రేణుల సమిష్టి కృషి రాష్ట్ర ఓటర్ల తీర్పులో ప్రతిబింబించింది అంటూ పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు.

# చంద్రబాబును టార్గెట్ చేసిన విజయశాంతి... మళ్లీ పార్టీ మారుతున్నారా ?

హైదరాబాద్ : ఆమె పేరుకు మాత్రమే రాములమ్మ. పేరుకు మాత్రమే ఫైర్ బ్రాండ్. అయితే ఆమెను తెలంగాణ ప్రజలు నమ్మటం ఎప్పుడో మానేశారు. సినిమా రంగంలో స్టార్ హీరోయిన్గా ఒక వెలుగు వెలిగిన విజయశాంతి. రాజకీయంగా మాత్రం అట్టర్ ఫ్లాప్ అయిపోయారు. ఇంకా చెప్పాలంటే అసలు విజయశాంతి ఎప్పుడు ఏ పార్టీలో ఉంటారో..? ఎప్పుడు ఏ పార్టీ నుంచి గోడ దూకుతారో..? కూడా అర్థం కాని పరిస్థితి. ఆమె ఎన్నికల్లో పోటీ చేస్తే గెలిచే పరిస్థితి లేదు. కనీసం ఆమె ఏ పార్టీలో ఉన్న ఆమెకు ఎవరు ? కూడా గుర్తింపు ఇచ్చే అవకాశం కూడా లేదు. కానీ అప్పుడప్పుడు సోషల్ మీడియాలో కామెంట్లు చేస్తూ తాను కూడా ఉన్నాను అని ఆమె గుర్తు చేసే ప్రయత్నం చేస్తూ ఉంటారు. ఇక తెలంగాణలో టీడీపీ మళ్ళీ పుంజుకుంటుందో లేదో కానీ..

కొంతమంది నేతలు మాత్రం బాగా గింజుకుంటున్నారు. టీడీపీ తెలంగాణలోకి రావడం పెద్ద ప్రజాస్వామ్య ద్రోహం అన్నట్టుగా వారు కామెంట్ చేస్తున్నారు. అలాంటి వారిలో బిఆర్ఎస్ నేతలు మాత్రమే కాదు.. విజయశాంతి లాంటి వారు కూడా ఉండటం విశేషం. అసలు విజయశాంతి ఎప్పుడు ఏ పార్టీలో ఉంటారో తెలియట్లేదు. తాజాగా ఆంధ్ర ప్రదేశ్‌లో ఘనవిజయం సాధించి ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు.. హైదరాబాద్‌లో పర్యటిస్తే అక్కడ ప్రజల నుంచి ఎంత గొప్ప స్వాగత సత్కారాలు లభించాయో చూశాం. ఈ క్రమంలోనే చంద్రబాబు టీడీపీని తెలంగాణలో బలోపేతం చేస్తామని ప్రకటించారు. దీనిపై స్పందించిన విజయశాంతి అదేదో తెలంగాణ సమాజం పై దాడి అన్నట్టుగా కలరింగ్ ఇస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడం విచిత్రం. టీడీపీ ప్రయత్నాలు చేస్తే మరో తెలంగాణ ఉద్యమం వస్తుందని కూడా విజయశాంతి హెచ్చరిక జారీ చేయడం మరి విడ్డూరంగా.. విచిత్రంగా ఉంది. విజయశాంతి పెట్టిన కామెంట్లు చూస్తే తెలంగాణ ఉద్యమం నిధులు, నియామకాల కోసం కాకుండా.. కేవలం రాజకీయ కారణాలతో ఉద్యమం చేశారా ?అన్న సందేహాలు రాక మానవు.

# Why Adani Ports shares are falling today

